

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 13, జూన్ 2025 | 16 పేజీలు


# రెడ్డి చెరువులో జోరుగా మట్టి దందా

16వ పేజీలో...




నామ మాత్రంగా ప్రభుత్వ అనుమతి తీసుకుని ఇష్టారాజ్యంగా అక్రమంగా చెరువులోని మట్టిని దర్జాగా దోచుకెళుతున్న అధికారులు చూస్తూ ఉండడం విడ్డూరం. వివరాల్లోకి వెళితే మంథని, గంగపురి సూరయ్యపల్లి కాకర్లపల్లి పరిధిలో గరెడ్డి చెరువులో మట్టిని పగలు రాత్రి అనే తేడా లేకుండా తవ్వేస్తున్నారు. అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను ఆసరాగా చేసుకుని కోట్ల విలువ చేసే మట్టిని తోడేస్తున్నారు అనుమతి గోరంత తవ్వేది కొండంత అనే చందాగా రెడ్డి చెరువులో మట్టి మాఫియా యదేచ్ఛగా సాగిస్తున్నారు.

మంథని రూరల్ ప్రభాత వార్త

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

16వ పేజీలో...



కలెక్టర్ పమేలా సత్పతి

# టీహబ్ భవనం జూన్ చివరి నాటికి పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

























# అంగన్వాడి, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లకు ప్రభుత్వ భూమిని గుర్తించాలి

◗ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నూక పల్లి అర్బన్ కాలనీ టు బి హెచ్కె డబల్ బెడ్ రూమ్ మోలిక వసతులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్2025 సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించాబిరు.గురువారం రోజున జగిత్యాల జహాల్లో జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో అర్బన్ నూక పల్లి డబల్ బెడ్ రూమ్ మోలిక వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జగిత్యాలఅర్బన్ కాలనీ నూక పల్లి టు బి హెచ్కె డబల్ బెడ్ రూమ్ మోలిక వసతులు డ్రైనేజీ విద్యుత్ వాటర్ మరియు అంగన్వాడి స్కూలు కమ్యూనిటీ హాల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కొరకు ల్యాండ్ ను గుర్తించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు ప్రజలకు కావలసిన సదుపాయాలపై అధికారులతో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ మున్సిపల్ కమిషనర్ స్పందన హౌసింగ్ పిడి ప్రసాద్ ఈ ఈ పి ఆర్ లక్ష్మణరావు ఎలక్ట్రిసిటీ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గడిచిన ఐదు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు 5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్‌తో సామాన్యుల కల నెరవేరింది

◗ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం తో సామాన్య ప్రజల కల నెరవేరింది అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 17వ వార్డుకు చెందిన నిమిషకవి రమాకాంత్ మాధవి ల నూతన గృహప్రవేశం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .అనంతరం ఎన్నో ఏళ్ల సొంతింటి కల సాకారం తో ఎమ్మెల్యే గారికి శాలువాతో సత్కరించి,కృతజ్ఞతలు తెలిపిన ఇంటి కుటుంబ సభ్యులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ బెడ్ రూం లబ్ధిదారుల కళ్లలో ఆనందం...పేద వాడి సొంతింటి కల సాకారం అయింది.రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నాణ్యతతో నిర్మాణం.కిరాయి దారు నుండి ఇంటి యజమానురాలుగా మాధవి...అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లో చేరిక ముఖ్యమంత్రి సహకారం తో జగిత్యాల మరింత అభివృద్ధి 70 కోట్ల నిధులు మంజూరు కాగా జగిత్యాల రూపు రేఖలు మార్చే అవకాశం ముఖ్యమంత్రి గారు కల్పించారు.నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు కాలనీలో స్కూల్, అంగన్వాడి కేంద్రాలను ,గుడి,కమ్యూనిటీ హాల్,బస్టాండు అనేక మోలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది.ఇప్పటికే చాలా మంది ఇక్కడ నివసిస్తున్నారు అని అందరికీ శుభా కాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో రంగు మహేష్, ములసపు మహేష్, ప్రవీణ్ రావు, నిమిష కవి వంశీబాబు ,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

◗తహసిల్దార్ ధీరజ్ కుమార్

ఓదెల ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇందుర్తి గ్రామములో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సులో తహసిల్దార్ మాట్లా డుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టమును అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా దరఖాస్తు చేసుకొని పరిష్కారానికి చోరువచూపాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా అన్ని రెవెన్యూ గ్రామాలు కలిపి మొత్తం 1267 అర్జీలు వచ్చాయని వచ్చిన అర్జీలను పరిశీలించి భూభారతి చట్టం క్రింద వాటి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని వారన్నారు చివరి రోజున ఇందుర్తిలో జరిగిన భూ భారతి సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి 39 దరఖాస్తులను స్వీకరించినారని తహసిల్దార్ ధీరజ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

చందుర్తి జూన్ 12 ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు , ఏక సమ రూప దుస్తులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునీత రాణి,కృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లు గోదావరి,శ్యామల,మాజీ గ్రామ సర్పంచ్ ఎనగంటి శంకర్ నాయకులు ఏసుకుమార్, జనార్దన్, మధు ,గడ్డం దేవయ్య ఉన్నత,ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

షెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సదుపాయాల గురించి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేని పక్షంలో వివరాలు అందించాలని, వెంటనే వాటిని తెప్పించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 21న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ అరుణ, డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ మారుతి, డాక్టర్ కేశవ రెడ్డి, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ విద్యా సాగర్ తదితరులున్నారు.

## జిడికె I, 3వ గనిని సందర్శించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిని ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత, రక్షణ గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ నెలలో ఇప్పటి వరకు 100శాతం ఉత్పత్తితో ముందుకు సాగుతున్నందుకు గని ఉద్యోగులను అభినందించారు. సింగరేణిలో గత 2014 సంవత్సరం నుండి ప్రతి జూన్ నెలలో జరుగుతున్న ప్రాణాంతక ప్రమాదాల గురించి వివరించారు. ఈ సంవత్సరం 2025 జూన్‌లో, భవిష్యత్‌లో ఎలాంటి ప్రాణాంతక, మరేతర ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగికి ఉందని తెలిపారు. సింగరేణి జరిగిన వివిధ రకాల ప్రమాదాలను వివరిస్తూ చిన్న చిన్న అజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని, ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రొడక్షన్‌తోపాటు సేఫ్టీని కూడా ఉద్యోగులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ నెల16వ తేదీలోగా ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలను విద్యార్థులకు అందించాలి

డిఇఓ డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం లోగా పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. ఈ మేరకు మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రదానోపాధ్యాయుల తగు చర్యలు గైకొనాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1,72,348 పాఠ్య పుస్తకాలు ఇప్పటికే పాఠశాలలకు చేరుకోగా, అందులో ఇప్పటి వరకు 50,668 విద్యార్థులకు పంపిణీ చేసినట్టు, మొత్తం 2,11,491నోట్ బుక్స్ పాఠశాలలకు రాగా. అందులో 64,458 నోట్ బుక్స్‌ను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. అలాగే మొత్తం 30,687 విద్యార్థులకు ఏక రూప దుస్తులకు గాను



17,866 జతల యుని ఫామ్స్ పాఠశాలలకు చేరగా. అందులో నుండి 10,281జతల దుస్తులను విద్యార్థులకు అందించినట్లు వివరించారు. పాఠశాలలు ప్రారంభమైన దృష్ట్యా త్వరితగతిన పంపిణీ కార్యక్రమంను పూర్తి గావించాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రాండ్ పేరెంట్ టీచర్స్ పత్తిపాక ఉన్నత పాఠశాల, పెద్దపల్లి బాలుర ఉన్నత పాఠశాలల సమావేశాలకు డి.ఇ.ఓ హాజరైనారు.అలాగే శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాఠశాలను ఆమె సందర్శించినారు. గురువారం నాటికి 1924 ప్రవేశాలు జిల్లా వ్యాప్తంగా 1, 6వ తరగతుల్లో నమోదు అయినట్టు తెలిపారు.

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం యావర్ రోడ్డుపై నిరక్ష్యం

◆ మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం యావర్ రోడ్డు వెడల్పు చేసేందుకు పూర్తి నిరక్ష ్యం వహించింది అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు.జగిత్యాల జిల్లా కేంద్రం కావడం తో ట్రాఫిక్ రద్దీ పెరిగింది2008 -2009 లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు కోసం బై పాస్ రోడ్డు వేసి, గొల్ల పల్లి, ధర్మపురి రోడ్డు తో లింక్ చేశాం.60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలని విన్నవించినం.టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ప్రతిపాదించారు.2018 లో యావ ర రోడ్డు విస్తరన చేపడితే. కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్త దో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారు.బీ ఆర్ ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు విస్తరించారు.విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేది.. ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెర పైకి తీసుకు వచ్చి ఐదేళ్ల గడిపారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నా కున్న అనుభవం, జగిత్యాల అభివృద్ధి కోసం యావర్ రోడ్డు విస్తరణ లో స్థలం కోల్పోయే వారికి నిధులు జూన్ 29, 2024న ముఖ్య మంత్రికి లేఖ రాశాను.ముఖ్య మంత్రి స్పందించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించడంతోఅన్నపూర్ణ చౌరస్తా నుండి నూతన బస్టాండ్ వరకు 100 కోట్లు అవసరం అవుతాయని అధికారులు డిసెంబర్ 2024లో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ ద్వారా నివేదిక సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యాల చుట్టూ విస్తరించిన ప్రాంతల కోసం రూ 20 కోట్లు, పట్టణ పరిధిలో రూ 50 కోట్లు స్పెషల్ గ్రాంట్ గా మంజూరు చేసింది.ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు యావర్ రోడ్డు విస్తరణ ప్రధానంగా సమస్యగా భావిస్తున్న తరుణంలో ప్రణాళిక బద్ధంగా, యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ 50 కోట్లు వెచ్చించాలి.యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత, యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో రోడ్డు నిర్మాణానికి కూడా ఎంపీ సహకారం తీసుకుని నిధులు మంజూరు చేసుకునే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మునిసిపాలిటీ కి ప్రత్యేకం గా కేటాయించిన రూ 50 కోట్లురోడ్డు విస్తరణలో నిర్మాణాలు కోల్పోయే వారికి పరిహారం చెల్లింపులు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరారు కలెక్టర్ చొరవ చూపాలని అన్నారు. డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులు3500 కుటుంబాలను గుర్తించి, వివిధ వార్డుల్లో నీ ఓటర్ల తో నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ నీ రెండు వార్డులుగా విభజన చేయాలి.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలనిలిఖిత పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్ కు లేఖ రాశాను .నూకపల్లి లో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.సమావేశంలో బండ శంకర్, కొత్త మోహన్, కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, చందా రాధ కిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్,గుండా మధు,గిరిధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

◗జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని కోమటికొండాపూర్ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమము లో పాల్గొని, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్ లు, యూనిఫామ్స్ లను జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బడి ఈడు పిల్లలందరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు చక్కటి నైపుణ్యంతో భోదించడం వల్ల నాణ్యమైన చదువు విద్యార్థులకు అందుతుందని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, రాణి, నర్మదా, జ్యోష్ణ,అంగన్వాడీ కార్యకర్తలు లయ, స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బి ఎస్ లత

సారంగాపూర్ ప్రభాత వార్త:

సారంగాపూర్ మండల కేంద్రం లో కస్తూర్బా గాంధీ స్కూల్, ఎస్సి బాలుర హాస్టల్ ను జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత గురువారం అకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలు, క్లాస్ రూమ్, కిచెన్ స్టోర్ రూమ్, వాష్ రూమ్స్ అన్ని పరిశీలించారు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు ఉండాలని ఆమె అన్నారు . విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపా ధ్యాయులకు సూచించారు.వారితో పాటు ఎంపీడీఓ గంగాధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

◗ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య

చందుర్తి జూన్ 12 ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సీడిపిఓ సౌందర్య అన్నారు, చందుర్తి మండలం సనుగుల, జోగా పూర్ గ్రామాల్లో గురువారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరబ్యాసం చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు, మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలన్నారు, అంగవాడీ కేంద్రాలను ప్రైవైట్ పాటశాలలకు ధీటుగా నిర్వహిస్తారు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగవాడి ఉపాధ్యాయులు ఆయేషా నస్రీన్, రమ, మోనిక, పరిమళ తల్లులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల టాక్స్ రద్దు చేయాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు కేబుల్ ఆపరేటర్ల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ టీవీ వైర్లు కట్టి కేబుల్ ప్రసారాలను ఇంటింటికి అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్ల నుండి విద్యుత్ శాఖ వారు గ్రామ పంచాయతీస్థాయిలో 15 రూపాయలు మున్సిపాలిటీ పరిధిలో 20 రూపాయలు ప్రతి నెల కరెంటు బిల్లులతో వసూలు చేస్తున్నారని విద్యుత్ స్తంభాల ఫీజు రద్దుచేసి తమను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరుతూ గురువారం నియోజకవర్గం కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సొంత పెట్టుబడితో గత 30 సంవత్సరాలుగా కేబుల్ టీవీ నిర్వహించుకుంటున్నామని ప్రభుత్వం మీద ఆధారపడకుండా జీవనం కొనసాగిస్తున్నామని కాగా విద్యుత్ శాఖ వారు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా గ్రామీణ ప్రాంతాల్లో కేబుల్ టీవీ వ్యవస్థ లేకుండా చేసి పేద ప్రజల వినోదాన్ని తాకట్టు పెట్టేలా వ్యవహరించడం సరికాదని ఈ చర్యల వల్ల ఆపరేటర్ల జీవనోపాధి కోల్పోవడమే కాకుండా పేద ప్రజలకు వినోదం భారమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆపరేటర్ల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

శంకరపట్నం, ప్రభాతవార్త:

శంకరపట్నం మండల పరిధిలోని కాచాపూర్ గ్రామ శివారులో గురువారం గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో ఒకరు మృతి ఒకరికి గాయాలు స్థానికుల కథనం ప్రకారం వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రామస్వామి (70) అతని భార్య పుష్పలీల (65) టీవీఎస్ మోపెడు ఎక్సెల్‌పై హుజురాబాద్ ఆసుపత్రిలో ఉన్న బంధువులకు భోజనము తీసుకెళుతుండగా కాచాపూర్ గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనము ఎదురుగా వచ్చి ఢీ కొట్టగా పుష్పలీల అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన రామస్వామిని గ్రామస్తులు 108లో ఆసుపత్రికి తరలించారు.

### హత్యాయత్నం కేసులో నిందితునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

బోయినిపల్లి, ప్రభాతవార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామం హత్యాయత్నం కేసులో నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400/ రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ....బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వేముల సుమ కొడుకు అయిన వేముల సాయి చరణ్ అనే వ్యక్తి తేదీ 25102020 దసరా సందర్భంగా గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద జరుగు దసరా సంబరాలకు వచ్చి ఉండగా అదే గ్రామానికి చెందిన కట్ట గంగరాజు ˌ/ˌ చంద్రయ్య అనే వ్యక్తి మద్యం సేవించి మద్యం మత్తులో సిమెంట్ ఇటుకతో చరణ్ పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయగా చరణ్ తల్లి అయిన వేముల సుమ బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారులు అయిన సి.ఐ లు నవీన్ కుమార్, బన్సీలాల్ లు దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లు కోర్టు లో సాక్ష ్యలను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సి.ఐ లు నవీన్, బన్సీలాల్, ఎస్.ఐ శ్రీనివాస్ ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్ ఎస్.ఐ రాజ్ కుమార్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సి ఎం ఎస్ కానిస్టేబుల్ మధుసూద్ధన్ కోర్ట్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### కొండగట్టు శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతంలోని వెలమ సంక్షేమ మండలి సమీపంలో 50-55 ఏళ్లలోపు వయస్సు గగుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, మృతునికి సంబం ధించిన వివరాలు తెలియలేదని గ్రామపంచాయతీ కారోబార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం సాయంత్రం సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు

### మూడపల్లి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

చందుర్తి జూన్ 12 ప్రభాత వార్త:

చందుర్తిమండలం మూడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రైతులకు పలు అంశాల పైన అవగాహన కల్పించారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు, వర్మి కంపోస్ట్, జీవన ఎరువులు, భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటకు ఎరువులను అందించటం,చీడపురుగుల ఉధృతిని బట్టి రసాయన ఆధారిత పురుగు మందులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగిం చుకోవాలన్నారు, అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేశారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. సి. హెచ్. రమేశ్, డా.హిందూజ, ఏడిఏ రామ రావు, వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు యోగేశ్వర్,రమ్య, శిరీష, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకట రమణ, విద్యార్థులు సిద్దార్థ్. సన్నీ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ఓబీసీల పోరుబాట" పుస్తక కరపత్రం ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రముఖ ఐఏఎస్ అధికారి, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ది ఓబీసీస్ ఉప్రిసింగ్ పుస్తకాన్ని మహాగాథా సంస్థ ప్రచురించింది. ఆరేళ్ల లోత్తైన పరిశోధన, ఆరు రాష్ట్రాలు తిరిగి లోత్తైన పరిశోధన తో ఈ దేశంలో వెనుకబడిన బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలను ఈ పుస్తకంలో విపులంగా పొందుపరిచారు. ఈ సందర్భంగా టిఆర్పిఎస్ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పుస్తక రచయితలు ఆరు భారతీయ రాష్ట్రాల్లో ఆరేళ్లపాటు జరిపిన ప్రయాణం ద్వారా అధ్యాపకులు, రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలు, సామాజిక చింతన చేసే వంటి అనేక రంగాల వ్యక్తులతో చర్చలు జరిపారని, .ఇది ఓ బి సి వర్గాలలో పెరుగుతున్న అసమానాన్ని , వాటి ఆధారంగా ఏర్పడుతున్న సామాజిక రాజకీయ ఉద్యమాన్ని విశ్లేషించే దీర్ఘ ప్రయాణంగా నిలిచిందన్నారు. దేశవ్యాప్తంగా రాబోయే రోజుల్లో కులగణనను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా ఒక సామాజిక మార్పుకు నాంది పలకనున్న ఈ తరుణంలో ఐఏఎస్ నరహరి రాసిన " ది ఓబీసీస్ ఉప్రిసింగ్" అనే పుస్తకం పునాది వేస్తుందన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పుస్తకావిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘ సభ్యులు, ఓబిసి సంఘ నాయకులు రాజకీయ పార్టీలకతీతంగా పుస్తకావిష్కరణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, టిఆర్పిఎస్ నిర్మాణ కమిటీ చైర్మన్ భోగ వెంకటేశ్వర్లు, సాంబార్ ప్రభాకర్, కార్యదర్శి జిల్లా ధనుంజయ్ కటుకం గణేష్ మిట్టపల్లి రమణ, బాలే అజయ్, గూడూరి హన్మండ్లు, ఆడెపు రమణ, భీమనాతి సత్య నారాయణ, సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, సంఘ కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రామచందర్ , పడాల గణేష్, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, ఆడెపు నరేష్, కస్తూరి జ్ఞానేశ్వర్ ,వయోవృద్ధుల సంఘం నాయకులు ఎక్కల్ దేవి గంగాధర్, సిరిపురం గంగాధర్, గాజేంగి లక్ష్మీపతి, మాసం శంకర్, సంఘ దైవశెట్టి లు అల్లే లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రులను మర్యాదగా పూర్వకంగా కలిసిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఇటీవల నూతన మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన మంత్రులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మంత్రి వాకిటి శ్రీహరి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చర్చించారు. జువ్వాడి వెంట నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

# పోషణతో కూడిన విద్య అందించడం లక్ష్యం

**కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి**



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** అంగన్ వాడీ కేంద్రాలలో పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని బుడిగ జంగాల కాలని, కోరుట్ల అర్బన్1 పటేల్ రోడ్డు, అల్లమయ్య గుట్ట బీసీ కాలనీ 2 లో మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు, ప్రీస్కూల్ హాజరు పెంచడం అమ్మ మాట అంగన్ వాడీ బాట లక్ష్యం అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా అంగన్ వాడీ కేంద్రం బడులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబసును రూపొందించారని, ఆటపాటలతో పిల్లలకు విద్య, సృజనాత్మక వెలికితీయడం జరుగుతుందన్నారు. అంగన్ వాడీల్లోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాం, ఆట వస్తువులు, ఫర్నిచర్, మ్యాట్లు,ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తున్నా మన్నారు. పిల్లలకు అమ్మ ఒడి అనంతరం అంగన్ వాడి బడి ఒడి ద్వారా మెరుగైన సేవలు అందజేయను న్నామని తల్లిదండ్రులు దగ్గరున్న అంగన్ వాడీల్లో పిల్లల చేర్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సరిత, ప్రభ, ఆయాలు, ఆశా వర్కర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్లకు చెందిన జల హరీష్ అనే యువకుడు గురువారం గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు దారిశెట్టి రాజేష్ ఫహీమ్ లతోపాటు పలువురు కార్యకర్తలున్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**

**చొప్పదండి ప్రభాతవార్త,** సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేళ్లుగా చెల్లించాల్సిన రూ. 175 కోట్లు బకాయిల్లో ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని, వెంటనే బకాయిలను విడుదల చేసి చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భగా మచ్చ రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది ఎస్సీ పిల్లలు, 6 వేలమంది ఎస్టీ పిల్లలు చదువుకుంటున్నారని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించాలని తీసుకుని గత 20 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాదిమంది విద్యార్థులు తమ చదువులు చదువుతున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రూ.175 కోట్లు ప్రభుత్వం మొండికేయడం సరికాదన్నారు తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## ఏకరూప దుస్తుల పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



పునఃప్రారంభం సందర్భంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను ఎంఈఓ గంగుల నరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందని, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి, పిల్లలకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు ఇవ్వడం జరిగిందని, వాటిని వినియోగించుకొని చదువులో రాణించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, ఐకేపీ ఏపీఎం శంకర్, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, ఐకెపి వివో లు, వివోఏలు, పాఠశాల ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, జనార్ధన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, నగేష్, రజని లు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ప్రధాన కార్యదర్శికి పరామర్శ



**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ గత రెండు రోజుల క్రితం మణుగూరులో జరిగిన సమావేశానికి హాజరై తిరిగి భూపాలపల్లికి వస్తుండగా కారు టైరు పగిలి చెట్టుకు ఢీ కొనగా, రాజ్ కుమార్‌తోపాటు కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, వెంటనే వారు భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. చికిత్స పొందుతున్న వారిని ఎఐటియుసి నాయకులు గురువారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు సంకె అశోక్, రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** రామగుండం కార్పొరేషన్ నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీకి తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. రామగుండం కార్పొరేషన్‌లోని 25వ డివిజన్‌లో కుక్కల బెడదను నివారించాలని, మంచినీటి సరఫరాలో సమయానుకూలంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానుకూలంగా మంచినీటి సరఫరా చేపట్టాలని, శానిటేషన్ పనులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎవరైనా దురదృష్ట వశాత్తు మరణిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఉచిత అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

**◗ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన**

**◗ జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ద వచ్చుఅనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల: యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "పిల్లలు మన భవిష్యత్తు. వారికి ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల: యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం. విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం. విద్యార్థులను వారి ఇంట్లో, సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా మారేందుకు ప్రోత్సహించడం. పోలీసు మరియు విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం. ఈ కార్యక్రమ0 ద్వార నేటి ను0డి ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకి పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వ హించి, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు, హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత, రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగి నపుడు, అత్యవసరపరిస్థితుల్లో





తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ యొక్క ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని ఈ యొక్క ప్రమాద మాలన నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఐటికోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహంలో వసతి సౌకర్యం

**◗తెలంగాణ మున్నూరు కాపు సంఘం**

**రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

హైదరాబాద్ కాచిగూడ లో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం లో జిల్లాల నుంచి వచ్చే మున్నూరు కాపు విద్యార్థులు వసతి సౌకర్యం పొందవచ్చని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తగు ధ్రువపత్రాలతో ఈ నెల జూన్ 14 వ తేదీ నుంచి 28 జూన్ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులకు తగు సాయం అందిస్తామని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్వెంకటట్ రావు ప్రకటించారన్నారు. పి.జి., డిగ్రీ ,ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఎం.బి.బి.ఎస్, బి.ఫార్మసీ, బి.ఈ, హోటల్ మేనేజిమెంట్ లాంటి కోర్సుల్లో 20252026 విద్యా సంవత్సరం లో అడ్మిషన్లు పొందే వీలుందని ,కార్యాలయం సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఇతర వివరాలకై ఫోన్ నెంబర్ .040 24658160 /9491627 404 లో సంప్రదించ వచ్చని మున్నూరు కాపు విద్యార్థుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ నోటిఫికేషన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ ఓపెన్ స్కూల్ విధానంలో టెన్త్ మరియు ఇంటర్ చదవడానికి 202526 విద్యాసంవత్సరం కి గాను ఈ నెల 12వ తేదీ నుండి అడ్మిషన్స్ ప్రారంభం అయినవి. బడి మధ్యలో మానివేసిన వారికి మరియు 10వ తరగతి ఫెయిల్ ఐన 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశము కలదు .15 సంవత్సరాలు నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ మరియు ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం కలదు. మహిళలకు పలు వృత్తి వ్యాపార రంగాలలో ఉన్న వారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక సదా అవకాశము .సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి. ఇందుకుగాను ఈ నెల 13వ తేదీ నుండి జూలై 11వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవడానికి అవకాశం కలదు అని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు మరియు తపోవన్ హై స్కూల్, జగిత్యాల ఏ.ఐ. కోఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు తపోవన్ హై స్కూల్ .,జగిత్యాల ఏ.ఐ. కోఆర్డినేటర్ సెల్ . 9849266786 ను సంప్రదించగలరు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం ఆధ్వర్యంలో మే 5 నుండి జూన్ 13 వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు సాంకేతిక పంటల యాజమాన్యం తెగుళ్ల చీడపీడ పురుగుల నివారణ ఎరువులు వాడకం నాణ్యమైన విత్తన ఎంపిక నేల సంరక్షణ ఆయిల్ ఫామ్ నూనె గింజలు పప్పు దినుసులు కూరగాయల సాగు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు ఏడిఆర్ డా.బి శ్రీలత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 700 జిల్లాలో సుమారు 1.5 కోట్ల రైతులకు వ్యవసాయ సేవలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు పంటల ఉత్పత్తి పెంచేందుకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధానాలు పంట మార్పిడి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో రీఛార్జ్ అసోసియేట్ సిహెచ్ వేణు రెడ్డి ఏవోఓ హరీష్ గ్రామ రైతులు అరిగెల విజయ్ మారిశెట్టి లక్ష్మణ్ బండారి వెంకటేష్ ఫోన్నెట్టి భూమా రెడ్డి ఆరె సాగర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# జగిత్యాల వార్త



## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ వాటిక పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో 2025 జూన్ 12 న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక అనగా పెరటి తోట పెంచడం ద్వారా రోజువారి అందించే ఆహారంలో పెస్టిసైడ్ వాడని పోషక విలువలతో కూడినటువంటి ఆకుకూరలు కూరగాయలు గర్భిణీలు బాలింతలు పిల్లలకు హెచ్ సి ఎం ఒకపూట సంపూర్ణ భోజనంగా అందించడం జరుగుతుందని ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు అందించే టి హెచ్ ఆర్ గుడ్లు బాలామృతం లో ఉన్నటువంటి పోషక విలువలు గురించి తల్లులకు అవగాహన కల్పించడంతోపాటు పిల్లలకు రోజువారి వీటిని అందించడం ద్వారా వారి యొక్క పెరుగుదలలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని వివరించారు. పభుత్వం అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పాల్గొన్న తల్లులకు పిల్లలకు సేమియా పాయసం అందించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత సూపర్వైజర్ లావణ్య అంగన్వాడీ టీచర్స్ పద్మారాణి జమున శైలజ గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఇంటర్ విద్యలో విప్లవాత్మక మార్పులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ ఇంటర్ విద్యలో త్వరలో విప్లవాత్మక మార్పులను ప్రవేశాఎట్టనున్నట్లు ఇంటర్ బోర్డు పరిశీలకులు రావులపల్లి వెంకటేశ్వరరావు, ఇంటర్ విద్య జగిత్యాల జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న అడ్మిషన్ ప్రక్రియను గురువారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి జూనియర్ కళాశాలలోనూ జూనియర్ లెక్చరర్ల వారీగా అడ్మిషన్ల లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పూరి చేయాలని సూచించారు. జూలై మాసం నుండి ప్రభుత్వజూనియర్ కళాశాలల్లోని అన్ని తరగతి గదులలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇంటర్ బోర్డు కమాండ్ సెంటర్ నుండి ప్రతి అధ్యాపకుని బోధన తీరును పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రవేశాల కోసం రూపొందించిన ప్రచార కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు ఆలియా మక్సుద్, కె. నాగభూషణం, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం 475 జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతి రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన నాయకులు తొలిప్రేమ శ్రీనివాస్ అనారోగ్యం తో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామానికి చెందిన జక్కుల వెంకట రాములు తల్లి పోచవ్వ బెక్కాం రాజేందర్ అనారోగ్యంతో మరణించగా ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించి,వారికి అందించే పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ షమ్మీ సుల్తానా పేర్కొన్నారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగారావుపేట గ్రామంలో ఐసిడిఎస్,ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటలు, పోషణ,ఆరోగ్యం తో కూడిన విద్య ను అందిస్తామని పిల్లల తల్లులకు వివరించడం జరిగింది.గర్భిణీ బాలింతలను అంగన్వాడి కేంద్రం లో అందించే పౌష్టిక ఆహారం, స్థానికంగా దొరికే కూరగాయలు పండ్లు తీసుకోవాలని,ఇండ్లలో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని వాటి ప్రాముఖ్యత పిల్లల కు తెలియ చేయాలని తెలిపారు.3+ పిల్లలను నమోదు చేయాలని తల్లులను కోరారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుమలత,శారద ఆశా వర్కర్ మమత,ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి పత్రం అందచేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ మండలం ధాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన మామిడి జలపతి కి మంజూరైన ఎల్ఓసి మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం లబ్ధిదారుని సంబంధికులకు అందచేశారు.రూ. 1,10,000/ల విలువగల ఎల్ఓసి చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో ఇబ్బందులు లేకుండా చూడాలి

◗ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో ప్రజలకు ఇబ్బందులు,సమస్యలు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సూచించారు.వెల్లుల్ల రోడ్ లో గల స్మశాన వాటికను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ గురువారం పరిశీలించారు. ముఖ్యంగా స్మశాన వాటికలో నీటి సమస్య ఉన్నందున,వెంటనే సమస్య పరిష్కారానికి మున్సిపల్ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,బంగారుకాళ్ళ కిశోర్, మున్సిపల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గురువారం లబ్దిదారులు భూమి పూజ చేసి,పనులు ప్రారంభించారు. గ్రామంలో 50 మంది లబ్ధిదారులకు గాను మొదట 15 ఇళ్ల పనులు ప్రారంభించినట్లు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పిడుగు తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ శరత్,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జవిడి రవి,శ్రీను,గంగారాం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుప్పాల గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి ప్రశాంత్, కార్యకర్తలు రాజారెడ్డి, మోహన్, నవీన్, భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయ వర్గాన్ని ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షులు బోట్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్ , బోడ్ల నాగేష్ మద్దెల లావణ్య, జెట్టి రూపేష్, జంగుల అనిల్, తోగిటి రమేష్, కానూరు గంగాసాగర్,సుంకే అశోక్ తోకల నరేష్, ప్రధాన కార్యదర్శులుగా సుంకేటి విజయ్, మర్రి నందకిషోర్, కుడుకల రఘు,పన్నాల రాఘవరెడ్డి, కార్యదర్శులుగా అరిగెల రాకేష్, ముక్క నరేష్,గుంటుక హనుమాన్లు, మొగిలి పాక రాజయ్య,బొడ్ల ఆనంద్, దండికే నర్సయ్య, కోయ్యాల లక్ష్మణ్, కాదస్తు శ్రీనివాస్, కోశాధికారిగా తల్లోజి భాస్కర్. కార్యవర్గ సభ్యులుగా భోగా దత్తు, సోమిడి సునీత, వెలుముల రాజు, వాల్గోట్ నరేందర్, ఓంకార్ నవీన్, కట్ట శ్రీకాంత్, పడిగల శ్రీనివాస్, గట్ల శ్రీకాంత్, కోయల్కర్ రాజ్ కుమార్, గడ్డం మల్లేష్, లోలాపు సురేష్, దొంతల చిన్నరాజం, బాజోజి రూపేష్, లక్ష్మీనారాయణ, పులాస భూమేష్,సంపంగి పెద్ద రాజుం ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని బిజెపి పట్టణ అధ్యక్షులు రమేష్ ప్రకటించడం జరిగింది.

## భూ భారతి రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోవాలి

◗కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



భూ భారతి రెవెన్యూ సదస్సులను భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం పేర్కొన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నేడు జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సును భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పట్టణంలో ఎవరివైన భూములకు సంబంధించిన సమస్యలుంటే భూ భారతి సదస్సుకు వచ్చి అధికారులకు విన్నవించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎర్రోళ్ల హన్మండ్లు,సేవాదల్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, పుల్లూరు వెంకటేష్,బుర్ర మహేందర్,మగ్గిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో జైలు శిక్ష,జరిమానా

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి న కేసులో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిందితుడు రెడపాక శ్రీనివాస్ కు మూడు సంవత్సరాల జైలు శిక్ష, 12,200 రూపాయల జరిమానా విధిస్తూ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ జడ్జి శ్రీమతి సి రత్న పద్మావతి తీర్పునిచ్చారు. మైనర్ బాలిక ఇంట్లోకి ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తించి న ఘటనలో బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు 2021 వ సంవత్సరంలో అప్పటి ఎస్ ఐ జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదన వినిపించారు. సాక్ష్యలను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి సి.రత్న పద్మావతి,ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ జడ్జి కేసు ను విచారించగా నిందితుడు శ్రీనివాస్ పై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష తోపాటు జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఎస్.ఐలు జీవన్, సతీష్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ లు రాజు, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# మెట్‌పల్లి వార్త

## గ్రంథాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

◗ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



నిరుద్యోగులకు, విద్యార్థులకు ఉపయోగపడే గ్రంథాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గురువారం సందర్శించారు.ఈసందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే దృష్టికి గ్రంథాలయంలో నెలకొన్న పలు సమస్యలు వివరించగా వాటిని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించండి

◗ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతిపత్రం

మల్లాపూర్ ప్రభాతవార్త:



అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామా బాదు ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్నమల్లై గురువారం హైదరా బాదు లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మల్లాపూర్ మం డల బిజెపి అధ్యక్షులు గోపిటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్ మరియు మల్లాపూర్ గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు ఇవ్వడం జరిగింది .అలాగే మల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎమ్మెల్సీ నిధుల నుండి గదులు మరియు మరుగుదొడ్లు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు.

## ముత్యంపేటలో ఘనంగా అమ్మ మాట.. అంగన్వాడి బాట

మల్లాపూర్ ప్రభాత వార్త:

మండలంలోని ముత్యంపేటలో గురువారం అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆమెటి శ్రీలత ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి పాఠశాలకు పంపించాలంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంగన్వాడి పాఠశాలను పండుగ వాతావరణంగా తీర్చిదిద్ది తల్లులతో పిల్లలను పంపించాలని సమావేశపరచి చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సుద్దాల కృష్ణవేణి, దాసరి లక్ష్మి, ఆశ వర్కర్ సుజాత,పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## ఆరెపల్లెలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని ఆరెపల్లె గ్రామంలోగురువారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు 5 లక్షల రూపాయల నిధులతో రోడ్డు పనులను ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం కొండల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుడికందుల సురేందర్ రెడ్డి,చింతలపల్లి లచ్చిరెడ్డి,కూస పవన్



రెడ్డి, వెంకట్ రెడ్డి,వెంకటేష్,రవి రెడ్డి,తిరుపతి రెడ్డి ,మోహన్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు . పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



## వీర్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

వీర్నపల్లి ప్రభాత వార్త:మండలంలోని వీర్నపల్లి గ్రామంలో గురువారం రోజు పేద బడుగుబలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా క్యారం రమేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెడతానపల్లి చందమోళి, జోగుల మంజుల కాంతయ్య తో కలసి భూమి పూజ చేశారు దేశరాజు కుమార్, దార్ల తిరుపతి,జంగం శంకరయ్య,దార్ల నాంపల్లి,కత్తెరపాక రాజయ్య,క్యారం సుధాకర్ ఉన్నారు

## టి జి ఎం ఎస్ లో అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంటల ప్రాతి పదికన బోధించడానికి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేయాలన్నారు. తెలుగు పి జి టి, సోషల్ టి జి టి ఖాళీలున్నాయని తెలిపారు. తెలుగు కోసం సంబంధిత సబ్జెక్ట్ లో పి జి మరియు బి ఎడ్, సోషల్ కోసం డిగ్రీతో పాటు టెట్ అర్హత

## కందికట్కూరులో రెవెన్యూ సదస్సు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




మండలములోని కందికట్కూరు, అనంతగిరి గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తహసీల్దార్ ఫారూక్ తెలిపారు. కంది కట్కూరులో 36,అనంతగిరిలో 46 అప్లికేషన్లు వచ్చినట్లు పేర్కొన్నారు.రైతులు వారి సమస్యలను నేరుగా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ లు శశి కుమార్,సంతోష్ కుమార్ , సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త. .తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా తీశారు.బైండ్ల వారిఆటపాటలతో,శివసత్తులు శిగం ఊగుతూ,యువకులు నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లి ఆలయానికి ర్యాలీగా వెళ్లి ప్రతి ఇంటి నుండి బోనం తీసి యాదవ కులస్తులు మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని,గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు తీయడం జరిగిందని యాదవ సంఘం నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సొసైటీ అధ్యక్షులు మిరాల శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షులు అంబటి కిషన్ యాదవ్,యాదవ సంఘం అధ్యక్షులు జంగం శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షులు కొండవేని కిషన్ యాదవ్,యాదవ సంఘం కమిటీ సభ్యులు,యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఆసక్తిగల బోధన అభ్యర్థులకు ఆహ్వానం

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల మోడల్ స్కూల్లో గంటల ప్రాతిపదికన (బీటీగి) 9,10 ఇంటర్మీడియట్ తరగతులకు బోధించడానికి గణిత శాస్త్రము , భౌతికశాస్త్రం ,ఇంగ్లీష్, కామర్స్ బోధించడానికి ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీ జీ, బిఈడి అర్హతలు కలిగి ఉండవలెను. బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తూ డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగునుని మోడల్ స్కూల్ ప్రిన్సి పల్ డాక్టర్ కే



అశోక్ తెలిపారు దరఖాస్తులు ఈ నెల 13 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా సమర్పించవలను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 16 వ తేదీ సోమవారం రోజు ఉదయం 10 గంటలకు డెమో నిర్వహించడం జరుగుతుందాని తెలియజేశారు మరిన్ని వివరాలకు కళాశాలలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని కోరారు

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆరాధన ఉత్సవాలు.

ముస్తాబాద్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవం మండలంలోని విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆరాధన ఉత్సవం ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగంటి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లుగా అన్ని జరుగుతున్నాయని బ్రహ్మంగారు వింత రోగాలు వస్తాయని చెప్పినట్లుగా కరోనా వచ్చిందని బ్రహ్మంగారిని ఆరాధిస్తే కలియుగమంతా బాగుంటుందని అందరూ బ్రహ్మంగారి సేవలో తరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగంటి తిరుపతి మండల ఐక్య సంఘం అధ్యక్షులు సద్గుణ చారి. రుద్రోజు రమేష్. విశ్వనాథం నందం . బ్రహ్మం..తిరుపతి. రాంప్రసాద్. శ్రీనివాస్.వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ పై అవగాహన

గంభీరావు పేట, ప్రభాతవార్త:



క్షయ వ్యాధి నివారణ పై గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఉపకేంద్రంలో గురువారము అవగాహన సదస్సు నిర్వహించారు. క్షయ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ షుగర, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయునట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కోసం నెలకి రూ.1000 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్, టి.బి సూపర్వైజర్ మహిపాల్ తోపాటు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు

వీర్నపల్లి ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ఉండడానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందాని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజంగుల రాజేష్ అన్నారు ఈ సందర్భంగా గురువారం రోజు మండలంలోని రంగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం బానోత్ రవి నాయక్, లకావత్ సునీత, దప్పుల మల్లవ్వ కు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ మాజీ సర్పంచ్ నందగిరి లింగం కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ నందగిరి శ్రీనివాస్,పని లక్ష్మి నర్సయ్య, నరహరి, రాంచాంద్, రాజు,దర్శింగ్ గ్రామ కార్యదర్శి పూరిషోత్తం తదితరులు ఉన్నారు

## విద్యార్థులకు పుస్తకాల పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కంది కట్కూర్, ఇల్లంతకుంట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించారు.7,8,9,10 తరగతులు చదువుతున్న 83 మంది విద్యార్థులకు అందించామని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతు విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు ఉపస్థితి కావాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొలుగం లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేకొండ మాజీ ఎంపిటిసి చాడ శోభ మరణం బాధాకరంమాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త:
చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ చాడ శోభ అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజున చాడ శోభ అనారోగ్యంతో కరీంనగర్ లోని అపోలో రిచ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి స్వగ్రామం రేకొండలో జరిగిన అంత్యక్రియల్లో వెంకటరెడ్డి పాల్గొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు, సిపిఐ మండల నాయకత్వం శోభ మృతదేహంపై రెడ్ క్లాత్ పార్టీ పతాకం కప్పి నివాళులర్పించారు.గ్రామ ఎంపీటీసీగా ప్రజలకుసేవలందించిన శోభ మృతదేహాన్ని కడసారి చూడడానికి పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ చాడ శోభ మంచి మనసున్న మానవత్వం గల వ్యక్తి అని, గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే మనస్తత్వం గలదని, ఆమె భర్త ప్రభాకర్ రెడ్డి చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా నాయకునిగా పనిచేశారని అన్నారు. సిపిఐ పార్టీ బలోపేతం కోసం గ్రామంలో, మండలంలో వారి కుటుంబం అంతా పనిచేస్తుందని, అలాంటి నాయకురాలు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి మరణం పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుమారుడు సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ని ఓదార్చి, సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ శోభా ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ల వలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని వెంకటరెడ్డి తెలిపారు. అంత్యక్రియల్లో పాల్గొన్నవారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బూడిద సదాశివ,అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, తేరాల సత్యనారాయణ,కొమ్ముల భాస్కర్ ,జేరిపోతుల జనార్దన్,కొయ్యడ కొమురయ్య, ఎనగందుల రాజయ్య,మాజీ సర్పంచ్ లు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, తో పాటు పరామర్శించిన వారిలో ఎంపీడీఓ బాసం మధుసూదన్, సూపరిండెంట్ ఎండీ ఖాజామొయినుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ స్వరూప రాణి, పంచాయతీ కార్యదర్శి గోదారి అజేయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు బడిలో పిల్లల్ని చేర్పించాలి..

### వెల్ది హెచ్ఎం శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త:
సర్కారు బడిలో తమ పిల్లలను తల్లిదండ్రులు చేర్పించాలని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం రాపల్లి శ్రీనివాస్ కోరారు. మండల పరిధిలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హై స్కూల్ వేసవికాలం సెలవులు అనంతరం గురువారం పాఠశాల ప్రారంభమైంది. ముందుగా ఆరవ



తరగతిలో కి నూతనంగా చేరిన విద్యార్థులకు పై తరగతి విద్యార్థులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. తల్లిదండ్రుల టీచర్ల సమావేశం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన నోట్ బుక్స్, టెక్స్ బుక్స్, యూనిఫామ్ లను అమ్మ ఆదర్శ పాఠశాల నూతన చైర్మన్ రుద్రవరం కనక లక్ష్మి, మాజీ చైర్మన్ పాముల సౌజన్య, హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. గత సంవత్సరం పాఠశాలలో సాధించిన విజయాలను, పదవ తరగతి ఫలితాలు, ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ సాధించిన , విక్రాంత్, హాసిని లను, పాఠశాల నుండి జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొన్న సాయి చరణ్, రామ్ చరణ్, హర్షవర్ధన్, హాసిని, లాస్య, లను అలాగే రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న రఘువర్ధన్ రెడ్డిని పాలీసెట్ 2025 లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,శంకరయ్య,వనజ,సురేఖ, గోవర్ధన్, వనిత,మజహర్, శ్రీనివాస్, శంకరమ్మ, వెంకటేశ్వర్లు, యూనిస్ పాషా, రఘురాం శర్మ, పురుషోత్తం, రజిత, వెంకటేష్, హరిప్రియ, సిఆర్పి తిరుపతి, సిఏ లు అనిత, అరుణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

### మానకొండూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :
భూభారతి చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని మానకొండూరు తాహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వెల్ది, రంగ పేట, లక్ష్మీపూర్ గ్రామాల పరిధి రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో 361 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తులు చేసుకోవాలని, రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని రైతులు ఈనెల 20 వ తేదీ వరకు నేరుగా మండల తాహసిల్దార్ కార్యాలయంలోకి వచ్చి తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయబ్ తాహసిల్దార్ సమ్మయ్య, ఆర్ ఐలు ప్రీతి, రాములు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## బెల్ట్ షాప్ నిర్వహకునిపై కేసు నమోదు 101 లీటర్ల మద్యం స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లిలో గుర్రం శ్రీనివాస్ అను వ్యక్తి తన ఇంటిలో గత కొంతకాలంగా బెల్ట్ షాపు నిర్వహిస్తూ స్థానికులకు ఇబ్బందులు కలిగించుచున్నాడని వచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరేపల్లి కి చెందిన గుర్రం శ్రీనివాస్ అను వ్యక్తి ఇంటి వద్ద తనిఖీ చేయగా తన ఇంటి వెనకాల ఉన్న గడ్డివాములో సుమారు 101 లీ మద్యం బాటిల్స్ , ఒక సెల్ ఫోను ఉండగా వాటిని పంచుల సమక్షంలో పంచనామా జరిపి వాటిని స్వాధీనపరచుకొని స్టేషన్ కు తరలించారు. అనుమతి లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.



## భరోసాకు కొత్త పట్టాదార్లు దరఖాస్తు చేసుకోండి

### వ్యవసాయ అధికారి రాజుల నాయుడు

చిగురుమామిడి, ప్రభాత వార్త:
చిగురుమామిడి మండలం లోని రైతు భరోసా లబ్ధిదారులుఇప్పటికే రైతుభరోసా పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు, ఈ పథకానికి కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవాల్సి న అవసరం లేదని,2025 జూన్ 5వ తేదీ వరకు కొత్త పట్టా పాస్ బుక్ ఉన్నవారు మాత్రమే ఈ పథకానికి, దరఖాస్తు చేసుకోవటానికి అర్హులు అని మండల వ్యవసాయ అధికారి ఎన్ రాజుల నాయుడు గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూనూతన దరఖాస్తులు ఇచ్చేఅర్హులైన వారు, మీ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అప్లికేషన్ ఇవ్వగలరు.అప్లికేషన్ తో పాటు పొందవరచవలసిన పత్రాలు పట్టా పాస్ బుక్ ప్రతులు,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా తదితర వివరాలు ఈ నెల 20వ తేదీ లోగా అందజేయాలన్నారు.రైతు భరోసా పథకం పై రైతులకు ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే, సమీప వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని వ్యవసాయ అధికారి రాజుల నాయుడు కోరుతున్నారు.

## బాల్య మిత్రుల ఆర్థిక సాయం...

మానకొండూర్, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో 199091 సంవత్సరం పదవ తరగతి కి చెందిన సిరిసిల్ల రాజ్ కుమార్ అనే పూర్వ విద్యార్థి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు పరామర్శించి అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బ్యాచ్ అధ్యక్షులు గసిగంటి మల్లికార్జున్, గర్రెపల్లి సతీష్ కుమార్, వాయిదా మల్లయ్య, గాలి పెల్లి ఆంజనేయులు గాలి పెల్లి రమేష్ బొద్దు ఆంజనేయులు పాల్గొన్నారు



## బిసి బాలుర హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ బిసి బాలుర హాస్టల్‌లో కొత్త విద్యార్థుల ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ కట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే బిసి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వారికి కూడా ప్రభుత్వం నిర్దేశించిన పరిమిత సీట్లలో ప్రవేశానికి అనుమతి ఉందన్నారు. హాస్టల్‌లో ప్రవేశం కోరుకునే విద్యార్థులు కులం, ఆదాయం, ఆధార్, రేషన్ కార్డు, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు తీసుకుని రావాలని సూచించారు. ఆదాయం సర్టిఫికెట్ ఒరిజినల్, మిగతా సర్టిఫికెట్స్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా బుక్స్, యూనిఫామ్ లు, బెడ్ షీట్స్ అందజేయబడునని, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ అన్ని విద్యార్థులకు అందజేయబడునని వార్డెన్ కట్టయ్య తెలిపారు.

కరీంనగర్ వార్త

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం,తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని,అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. శుక్రవారం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు,క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు సురభి సత్తయ్య,కోఆర్డినేటర్ సురభి నరసమ్మ,ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్,డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు




# అల్ఫోర్స్ విద్యార్థులకు జాతీయస్థాయి పతకాలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని, వాటిలో పాల్గొనింపేలా ఆసక్తి కనబర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు




ముఖ్య ఆయన అతిధిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు.సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నామని విధిగా వారు వాటిలో పాల్గొంటూ ఘనవిజయాలను నమోదు చేస్తున్నారని చెప్పారు. ఇటీవలకాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు.అందులోరసగ్న 9వ తరగతి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో బంగారు పతకం, హేమంత్ జాదవ్ 10వ తరగతి, కంప్యూటర్ ఒలంపియాడ్లో బంగారు పతకం, ఎ. శ్రీయాన్ రెడ్డి 4వ తరగతి, యు. సాత్రివ్ 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్ 8వ తరగతి, పి. నమన్విత 10వ తరగతి హింది ఒలంపియాడ్ లో బంగారు పతకాలు, హవీష్ రెడ్డి 6వ తరగతి, యం. శివేన్ రెడ్డి 8వ తరగతి సోషల్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు, ఎ. యశ్ చంద్ర 9వ తరగతి, సోషల్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్, బి. తనమయి 7వ తరగతి నేషనల్ ఎస్సే ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్, ముగ్గా హాసిని 10వ తరగతి ఇంటర్నేషనల్ డ్రాయింగ్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్,ఎ. శ్రీయాన్ రెడ్డి 4వ తరగతి సోషల్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్ లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల పునఃప్రారంభ స్వాగత సభ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ పారమిత విద్యాసంస్థలలో ఘనంగా పునఃప్రారంభ సమావేశాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా++ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి గురువారం ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో పారమిత విద్యాసంస్థల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడ్నిది.పాఠశాల పునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించి విద్య గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉత్సాహపరిచే ఆటలు, పాటలు, నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, కొత్త విద్యా సంవత్సర నిర్ణయాలు విద్యార్థులకు వివరించారు. ఈ పునఃప్రారంభోత్సవం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ నూతన విద్యాసంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అచీవర్స్ లో కోలాహలంగా పునః ప్రారంభ కార్యక్రమం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా స్వాగత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి,డైరెక్టర్ వెంకటేశ్వర్లు సంయుక్తంగా జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.విద్యార్థులు నృత్యాలు,పాటలు, ఉపన్యాసాలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సరం యొక్క విజయాలను తెలియజేసి , ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు . అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో తమ లక్ష్యాలను చేరుకోగలరని వివరించారు .ఆ తర్వాత ఉపాధ్యాయ బృందము పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ఇష్టా గోష్టిలో ఉపాధ్యాయ బృందము తమ జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఈ విద్యా సంవత్సరంలో ఇంకా సమిష్టి కృషితో పనిచేయాలని తెలియచేశారు.పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను, తాడికల్ గ్రామ పల్లె దవాఖాన ను గురువారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, వైద్య పరీక్షా లేబరేటరీ ని, పలు రికార్డులను పరిశీలించారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి ఆవరణలో శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రవణ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాశ్రీ, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# ముంజంపల్లిలో పెట్రోల్ పంప్ సీజ్...

## అనుమతి లేకుండా నిర్మాణం.. సీజ్ చేసిన జిపి అధికారులు..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామ పరిధిలో నూతనంగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పెట్రోల్ పంపు నిర్మాణం చేపట్టడంతో గురువారం మండల ఎంపీ ఓ కిరణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మలత సిట్ చేశారు. ముంజంపల్లి గ్రామ పరిధిలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ ప్రక్కనే ముంజంపల్లి గ్రామ పరిధిలో నూతనంగా జియో పెట్రోల్ పంపు నిర్మాణం కు టి జిబిపాస్ గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకోవాలని మూడుసార్లు నోటీసులు పంపించిన నిర్వాహకులు స్పందించకపోవడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆదేశాల మేరకు పెట్రోల్ పంపును సెజ్ చేయడం జరిగిందని జిపి అధికారులు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోప లాంటి నూతన నిర్మాణాలు చేపట్టిన తప్పకుండా అనుమతులు తీసుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఎంపి ఓ కిరణ్ కుమార్ సూచించారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కోరత..

## మందుల కోరతతో రోగులు అవస్త పడుతున్నారు..

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై ఉదాసీన వైఖరి అవలంబిడం. ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యంగా వదిలివేయడంతో సర్కారు దవాఖానలలో వైద్యుల కోరత.. మందుల కోరత తీవ్రంగా ఉండడంతో ఎక్కడ చూసిన ఆసుపత్రులలో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని పలువురు బిజెపి పార్టీ సీనియర్ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో ఆసుపత్రిలోని రోగులను వారి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులు వారి పడుతున్న పలు అవస్థలను బిజెపి నేతలకు వివరించినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న వైద్యులతో మాత్రమే అంతంత మాత్రంగా రోగులకు వైద్య చికిత్సలు అందుతున్నాయని, పలు విభాగాలకు సంబంధించిన డాక్టర్లు లేకపోవడం, దవాఖానలో మందులు లేకపోవడంతో బయట కొనుగోలు చేస్తున్నారని ఇది ప్రభుత్వ దిగజారిన తనానికి నిదర్శనమని కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. జమ్మికుంట, హుజురాబాద్ సర్కారు దవాఖానల స్థితిగతులపై ఆసుపత్రుల స్ధితిగతులపై రోగుల పడుతున్న స్థితిగతులను కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణారెడ్డి రోగులకు భరోసా ఇచ్చారు. జమ్మికుంట సర్కారు దవాఖానకు చుట్టు అనేక ప్రాంతాల నుండి పలు ఆరోగ్య సమస్యలతో ఎంతోమంది రోగులు వస్తుంటారని వారికి ఇక్కడ సదుపాయాలు లేకపోవడం, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే స్థోమత వారి వద్ద లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న, చితక అన్ని రకాల మందులకు బయట నుండి తెచ్చుకోమని, ఉన్న వైద్యులు చిట్టీలు రాసి ఇస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆసుపత్రులలో పలు విభాగాలకు సంబంధించిన వైద్యులు ఉండగా, వారికి సంబంధించి అవసరమైన వైద్య పరికరాలు లేవని, అపరేషన్ థియేటర్‌లో మరికొన్ని పరికరాలు ఉన్న, వాటిని సద్వినియోగం చేసే వైద్యులు లేరని ఆయన సర్కారు తీరును ఎండగట్టారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేదలు అనేక విధాలుగా గోసపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రోగుల సమస్యలను గాలికి వదిలేసిందని కృష్ణారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కళ్లు తెరచి, సర్కారు దవాఖానాలలో రోగులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలన చేసి, వారికి మెరుగైన వైద్యం అందించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఆసుపత్రి సందర్శించిన సమయంలో బిజెపి నేత కృష్ణారెడ్డి వెంట సీనియర్ బిజెపి నేతలు జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రామాదేవి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, అప్పం మధు, పొనగంటి రవి, కైలసకోటి గణేష్, మోతేస్వామి, పల్లెపు రవి, అశోక్, శ్రీవర్తి ప్రవీన్, చందు, మోడెం రాజు, ఇటుకల స్వరూప, ఠాకూర్ రాకేష్, కొమ్ము అశోక్, రాము, కనుకమల్ల లక్ష్మి, కేశవపూరం శ్రావణి, సుధాకర్, ప్రవీణ్, రవీందర్, రామస్వామి, మహేందర్, శరత్, శివ, నాగరాజులతో పాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతపై.. మరో కాంగ్రెస్ నేత దాడి..

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కేసు నమోదు.. సిఐ

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో ఆ ఇద్దరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలే.. నాటి తెలుగుదేశం పార్టీ నుండి నేటి వరకు కాంగ్రెస్ నేతలంటేనే కసుబోజుల వెంకటేశ్వర్లు (వెంకన్న), దేశిని కోటేశ్వర్ (కోటి) మరికొందరు నేతలు ఉంటారు. ఇరువురు ఒకే పార్టీకి చెందిన నేతలు ఒకనాడు మంచి మిత్రులే.. వారిద్దరి మధ్య ఎవరు కుంపటి రగలించారో..? ఎందుకు మనస్పర్థలు వచ్చాయో..? కొంతకాలంగా ఒకరికొరు దూరంగా ఉంటున్నారు. 10 మాసాలుగా ఒక కాంగ్రెస్ నేత మరో సీనియర్ కాంగ్రెస్ నేత వర్గంగా పేరుపొందగా, మరో నేత ఇంకో కాంగ్రెస్ నేత వర్గం వారిలో వారే వర్గాలుగా విడిపోయారు. ఎవరిదారిలో వారు పార్టీకోసం పనిచేస్తూ.. పార్టీలో చలమాని అవుతున్న ఆ ఇద్దరు నేతలలో గురువారం అర్ధరాత్రి దేశిని కోటేశ్వర్ ముందుగా కసుబోజుల వెంకన్నతో ఫోన్‌లో మాట్లాడి, కొద్ది దూరంలో ఉన్న కసుబోజుల వెంకన్న ఇంటికి రాత్రి 12గంటల సమయంలో ఇంటికి వెళ్లి కొంతసేపు సౌమ్యంగానే మాట్లాడి, ఆ తర్వాత ఇద్దరి మాటలు తీవ్రతరం కావడంతో, కోటేశ్వర్ వెంకన్నను తలపై కొట్టాడని, మరో వ్యక్తి చేతులను గట్టిగా అనగపట్టాడని, తన భార్యను సైతం కోటి కర్రతో కొట్టాడని, కసుబోజుల వెంకన్న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఉదయం ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కొత్తపల్లిలోని వెంకన్న ఇంటికి పోలీసులు వెళ్లి సీసి కెమెరాల ఫోటేజ్‌లను స్వాధీనం చేసుకుని విచారణ జరిపిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు జమ్మికుంట పట్టణ సిఐ రమకృష్ణగౌడ్ ప్రభాతవార్తకు తెలిపారు. రాజకీయంగా పూర్తి పరిపక్వత గల నాయకులుగా పేరు ఉన్న ఇద్దరు నాయకులు కొట్లాట పట్టణంలో చర్చానీయాంశంగా మారింది. రేపు రాబోయే ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయాలని కోటి వెంకన్నను కోరగా, నేను పోటి చేస్తానని వెంకన్న అనడంతో ఇరువురిని మధ్యన మాట మాట పెరిగినట్లు తెలుస్తుంది. ఏదిఎమైనప్పటికి వీరివురి మధ్య జరిగిన సంఘటనపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

**కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిన తమ్ముళ్ల కొట్లాట..**

అటు రాష్ట్ర రాజధానిలో గానీ, ఇటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఇద్దరు ద్వితీయ శ్రేణి నేతల మధ్యన జరిగిన దాడి సంఘటన గురువారం వారి మనస్సులను నొప్పించినట్లు తెలిసింది. ఎవరిపై ఎవరు దాడి చేసిన చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని, ఎదైన వ్యక్తిగత సమస్యలు ఉంటే.. వారే ఇద్దరు కూర్చోని మాట్లాడుకోవాలి. పార్టీ పరమైన సమస్యలు అయితే పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించుకోవాలే తప్ప.. విచక్షణ కోల్పోయి ఈ ఇరువురు నేతలు కొట్టుకోవడం పట్ల హైద్రాబాద్, హుజురాబాద్ నేతలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులతో న్యాయపరమైన విచారణ జరిపాలని సమస్య మరింత జటిలం కాకుండా చూడాలని ఆ ఇరువురు పెద్ద నేతలు సూచించినట్లు ప్రభాతవార్తకు సమాచారం.





# అంబాలలో రోడ్డు ఆక్రమణలు

## -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామానికి చెందిన పలువురు రైతులు బాట కబ్జాకు గురైందని కలెక్టర్ ప్రావీణ్యకు కంప్లైంట్ చేశారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లను జేరిపోతుల సారయ్య, కుక్కల మల్లయ్య, మరికొందరు ఆక్రమించి ఇళ్ల కాంపౌండ్ వాల్స్ కడుతున్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లు, ఆక్రమించిన స్థలం ప్రభుత్వ భూమి అయినప్పటికీ, ఎలాంటి పట్టాలు, అనుమతులు లేకుండా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఈ ఆక్రమణల వల్ల 500 ఎకరాల వ్యవసాయ భూములు, గుట్ట, చెరువు, పురాతన శ్రీరామలక్ష్మణ గుడి, ముస్లింలు పోయే దర్గా, పొలాలు దున్నే ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, గడ్డి ట్రాక్టర్లు, పశువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో 70 మంది రైతులు కమలాపూర్ తహశీల్దార్ కి అప్లికేషన్ పెట్టడం ద్వారా కొన్ని రోజులు అక్రమ నిర్మాణాలు ఆగడంతో కానీ ఇప్పుడు మళ్లీ రోడ్లు ఆక్రమణకు గురవుతున్నాయి. ప్రస్తుతం రోడ్డు కేవలం 24 అడుగులకు తగ్గింది, రెండు వైపులా సైడ్ కాల్వలు పోగా 14 అడుగుల రోడ్డు మాత్రమే మిగిలింది. కావున అక్రమంగా రోడ్లను ఆక్రమించి కట్టుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామ రైతులు, ప్రజలు పోయే రోడ్లను కాపాడాలని కోరుతూ రైతులు జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం సమర్పించారు.






# కాంగ్రెస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన.. ప్రణవ్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పర్శురాం తల్లి లింగమ్మ మూడు రోజుల క్రితం గండ్రపల్లి గ్రామంలో



మరణించగా, గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు గండ్రపల్లిలోని పర్శురాం ఇంటికి వెళ్లి లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పర్శురాం కుటుంబ సభ్యులకు ప్రణవ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తల్లి లింగమ్మ మృతి గల కారణాలను, ఆమెకు అందిన వైద్య పరమైన విషయాలను ప్రణవ్ అడిగి తెలుసుకున్నారు. లింగమ్మ మృతి పర్శురాం కుటుంబానికి తీరని లోటు అని, అమ్మ ఎవరికైన అమ్మేనని, ఆ తల్లి ఆశయాలను పర్శురాంతో పాటు పర్శురాం కుటుంబ సభ్యులు నేరవేరుస్తారని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దేశిని కోటి, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, పర్లపల్లి నాగరాజులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు హజరైయ్యారు.

# ఈ నెల 14న హైద్రాబాద్‌లో.. ఓబిసిల పోరుబాట పుస్తకావిష్కరణ..

## బిసిలంత కదలిరండి.. రాష్ట్ర అధ్యక్షులు నారయణ

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

భారతదేశంలోని ఆరు రాష్ట్రాలలో ఆరేళ్ల పాటు శాస్త్రీయకోణంలో పరిశోదనలు జరిపి, స్వాతంత్ర్యం వచ్చి 78 వసంతాలు దాటిన వెనుకబడిన వర్గాలు (బిసిలు) ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటి పరిష్కారాలను ఓబిసిల పొరాబాట పుస్తకాలలో పొందుపర్చడం జరిగిందని పుస్తక రచయితలు మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, హైకోర్టు న్యాయవాది పృథీరాజ్ సింగ్‌లు ప్రచురించడం జరిగింది. ఈ ఓబిసిల పొరాబాట పుస్తకాన్ని ఈ నెల 14వ తేది శనివారం ఉదయం హైద్రాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం) నాంపెల్లిలో జరుగుతుంద, రాష్ట్రజన అధికారణ సమితి అధ్యక్షులు చేరాల నారయణ గురువారం ఓ ప్రకటనలో వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎంపి ఆర్ కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టిఎస్ఎండిసి చైర్మన్ ఈరవర్తి అనిల్ కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు, ప్రొఫెసర్ గంట చక్రపాణి, వైస్ చాన్సలర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మిట్టపెల్లి సురేందర్, ప్రముఖ గేయ రచయిత చేరాల నారయణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు పాల్గొంటారని ఈ కార్యక్రమానికి బిసి, ఓబిసి, సామాజిక వాదులు, నేతలు, యువజన యువతి, యువకులు అధిక సంఖ్యలో హజరుకావాలని నారయణ పిలుపునిచ్చారు.



# నేడు పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు

**▶ప్రారంభించనున్న మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల**
**▶సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**▶లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేయనున్న మంత్రులు**
**▶మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నేడు పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు జరుగనున్నాయి. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్‌లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభం కానున్నాయి. ఈ ప్రారంభోత్సవాలకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి






శ్రీనివాస్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు కానున్నారు. అంతేగాకుండా పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం చందంపల్లిలో (196), రాంపల్లిలో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఉదయం 10గంటలకు ఎలిగేడు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, 10.50 గంటలకు పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, 11.10 గంటలకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, 11.30గంటలకు పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభించనున్నారు. 11.50 గంటలకు నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నారు. మధ్యాహ్నం 12.20గంటలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేస్తారు. అనంతరం 12.40 నుంచి 1.40గంటల




వరకు పబ్లిక్ మీటింగ్ జరుగనుంది. అనంతరం అక్కడే బహిరంగ సభ చేపట్టనున్నారు. నేడు జిల్లాలో మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారు. జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద విఐపిలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన మేర జనం ఒకే చోటకు రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-4 నూతన పోలీస్ స్టేషన్లకు అధికారులు వీరే...**

**-నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రామగుండం సిపి**

జిల్లాలో నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్లకు అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు









రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సిబిఎస్ 3లో విధులు నిర్వహిస్తున్న కె.పురుషోత్తంను పెద్దపల్లి ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. అదేవిధంగా రామగుండం (పి) విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న జి.అశోక్ రెడ్డిని పెద్దపల్లి ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా, పెద్దపల్లి ఎస్ఐ 2గా విధులు నిర్వహిస్తున్న బుద్ధె మల్లేష్‌ను పెద్దపల్లి రూరల్ ఎస్ఐగా, రామగుండం (ఎం) విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న టి.సత్యనారాయణను ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పెద్దపల్లి వార్త



## 14న ఓబిసి పోరుబాట పుస్తకావిష్కరణ

**▶బిసి సంఘం రాష్ట్ర నాయకులు మల్క రామస్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 14న హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ (పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ)లో ఓబీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మల్క రామస్వామి, పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐఏఎస్, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, హై కోర్టు న్యాయవాది పృధ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారని తెలిపారు. బ్రిటిష్ కాలం నుండి బీసీలకు, కులవృతులపై జరిగిన సామాజిక దాడి, ఆర్థిక దోపిడి, కాకా కలేల్కర్ కమీషన్ నుండి మండల్ కమీషన్, న్యాయమూర్తి రోహిణి కమిషన్ వరకు జరిగిన పరిణామాలను పుస్తకంలో పొందుపరిచారని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ సదస్సుకు పార్టీలకు అతీతంగా ఓబిసి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ప్రతినిధులు, మేధావులు, అన్ని వర్గాల వారు హాజరవుతున్నారని చెప్పారు. బిసిలను చైతన్య పరిచి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ముద్రించిన పుస్తక ఆవిష్కరణకు రాష్ట్రం నలుమూలల నుండి కులాలకు, పార్టీలకు అతీతంగా ఓబీసీలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆలయ ఫౌండేషన్ ఇన్‌చార్జి పరికిపండ్ల రాము, ఓబిసి నాయకులు అనుమాల అనిల్, మేడవేన రవితేజ, అనుమాల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండి

**■ గోదావరిఖని ఎసిపి మడత రమేష్**
**■ పోలీస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





ప్రతీ ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ డివిజన్ విటల్ నగర్‌లో రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ని గురువారం నిర్వహించారు. గోదావరిఖని ఎసిపి మడత రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు బిపి షుగర్, హెచ్‌బి, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిచారు. ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రెగ్యులర్‌గా హెల్త్ చెకప్‌లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, అసిస్టెంట్ శివ, నాయకులు చుక్కల శ్రీనివాస్‌చ కుక్కట్ల ఓదెలు, మల్లయ్య, రవి, రామ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ వికీపిడియాలో సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు. రజనీకాంత్ వికీపీడియాలోకి ఎక్కారు, జాతీయంగా, అంతర్జాతీయంగా విభిన్న రంగాల్లో రాణిస్తున్న వారి గురించి ప్రపంచంలో కొత్త ఆవిష్కరణలు చేసేవారి గురించి వికీపీడియాలో సమాచారం పొందు పరుస్తారు. అదేవిధంగా తన సూక్ష్మ కళలో అంతర్జాతీయంగా రాణిస్తూ సుమారు 1000 కి పైగా తన సూక్ష్మకళాదుండాలను విభిన్న ఆకృతులతో చెక్కి అంతర్జాతీయంగా రికార్డు హోల్డర్స్ రిపబ్లిక్ వరల్డ్ రికార్డు. ఆర్ హెచ్ ఆర్ వరల్డ్ రికార్డు, రెండు బుక్ ఆప్ స్టేట్ రికార్డులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణ బుక్ ఆప్ రికార్డు, సృజనపుత్ర అవార్డు, కళారత్న అవార్డు, గ్రామీణ కళాజ్యోతి రివార్డు, ఉత్తను కళాకారుని అవార్డు మొదలగు ఆవార్డులను సాధించాడు అలాగే 2 బియ్యపు గింజలపై 278 అక్షరాల జనగణమణ, వందేమాతరం వంటి జాతీయ గీతం జాతీయగేయంను రాసినందుకు గానూ ప్రపంచంలో అతి సూక్ష్మమైన ఎత్తు కల్గిన గణపతిని పెన్సిల్ గ్రాఫైట్పై గుండు పిన్ను సహాయంతో చెక్కినందుకుగానూ గూగుల్ వికీపిడియాలో సమాచారం పొందుపర్చినట్లు గూగుల్ వికీపీడియా సమాచార సేకరణకర్త ఆత్రపు మోతీరామ్ తెలిపారు.

## క్రీడా సామగ్రి అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని చంద్రబాబు నాయుడు కాలనీలో నిరుపేద పిల్లలకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహకులు పల్లెల రమేష్ గౌడ్ చేతుల మీదుగా క్రీడాసామగ్రిని గురువారం అందజేశారు. యూనియన్ బ్యాంకు ఉద్యోగి ఉద్యోగ రీత చెన్నైలో పని చేస్తూ స్థానికంగా ఉన్న అభిమానంతో తనకు కుమారుడు పుట్టిన సందర్భంగా చత్రపతి శివాజీ రమ్య దంపతులు సహకారంతో ఈ క్రీడాసామగ్రి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం సత్యం తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**✸ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**

కాల్వశ్రీరాంపూర్- ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు మల్కా కొమురయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో మొక్కలు నాటారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు నోటుబుక్కులు పాఠశాల దుస్తులు నోటుబుక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని చదువులో మాత్రమే శ్రద్ధ చూపకుండా అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డీఈవో మాధవి ఎంఈఓ మహేష్ ప్రధానోపాధ్యాయులు సునీత కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యా వాహిని ప్రచార రథంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సొంత కారు తెలంగాణ రాష్ట్రంలోనే

నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం




**చొప్పదండి/గంగాధర ప్రభాతవార్త,** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తన సొంత వాహనాన్ని బడిబాట విద్యా వాహిని వాహనంగా మార్చాలని నిర్ణయించారు. తన ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చి తన సొంత వాహనాన్ని విద్యా వాహిని వాహనంగా మార్చి బడిబాట ప్రచార కార్యక్రమంలో ఉపయోగించేలా చేశారు. గురువారం గంగాధర మండలం మల్లాపూర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వాహనాన్ని విద్యాశాఖ అధికారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎవ్వరు చేయని విధంగా ఆలోచన చేసి, తన సొంత వాహనాన్ని విద్యా వాహిని కి అందజేసి తన గొప్పదనాన్ని చాటుకున్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. వినూత్న ఆలోచన చేసి తన సొంత వాహనాన్ని బడిబాటలో విద్యా వాహిని వాహనంగా వినియోగించడానికి అప్పగించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను నియోజకవర్గ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి,



ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను మళ్లించే విధంగా కుట్రలు జరిగాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద మధ్యతరగతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రావు, స్కూల్ హెచ్ఎం అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చన్న, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్, కొలిపాక స్వామి, సీనియర్ నాయకులు సత్తు కనకయ్య, గంగాధర సుదర్శన్ ,గునుకొండ బాబు, వేముల అంజి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, కర్ర బాపురెడ్డి, గరిగంటి కరుణాకర్, మంత్రి మహేందర్, పెంచాల చందు, పానుగంటి సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## కస్తూర్బాలో అతిధి ఉపాధ్యాయులకు దరఖాస్తులు

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి కల్పించినందున, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో గెస్ట్ ఉపాధ్యాయులుగా పని చేయుటకు గాను ఆసక్తిగల అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు, కంప్యూటర్ సైన్స్ బోధించుటకు గాను బి ఈ లేదా బీటెక్,(సిఎస్సి లేదా ఐటీ), ఎంసీఏ, ఎం ఎస్ సి, (కంప్యూటర్ ఎన్ఎస్ ఐటి ఎం ఎస్) ఇంగ్లీష్ బోధనకు ఎం ఏ ఇంగ్లీష్ , బిఈడి, అర్హత గలవారు ఈనెల 14 లోపు కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు

## విద్యార్థులకు ఘనంగా స్వాగతం

చొప్పదండి ప్రభాతవార్త,

పాఠశాలలు ప్రారంభం కావడంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికి పాఠశాలల్లోకి ఆహ్వానించారు ఈ మేరకు మండలంలోని హరి కిషన్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బెలూన్లతో చాక్లెట్లతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాములు పంపిణీ చేశామని ఈ విద్యా సంవత్సరం అటెండెన్స్ అకాడమిక్స్ క్రీడలు సహా పార్టీ అంశాల తో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసించామని తల్లి దండ్రులతో పిటిఎం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి అధ్యక్షురాలు అనూజ, పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీధర్ రెడ్డి, యు జలపతి, ఎండి జలీల్, ఈ సత్యనారాయణ. ఎండి షరీఫ్,టి వీరేందర్, కే



కృష్ణ, కే చంద్రశేఖర్ కే వేణుమాధవ్, మరియు ఎం పద్మా, జి పుష్పలత, కే శారద కే సమత ఎస్ శారద కే లక్ష్మి ౣ సంతోషమ్మ, పిఎస్ చొప్పదండి ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాదేవి, ఎంసుధేష్ణ ఏ సునీత, సిఆర్పిలు బి శ్రీనివాస్, ఎన్అశోక్, భవిత సెంటర్ ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్, కట్టే కోలపద్మ అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

మండల విద్యాధికారి పి మోహన్



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి పి మోహన్ కోరారు ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పుస్తకాలను దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందని ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించిందని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జ్యోతి దామర అశోక్ రెడ్డి పలు ఉపాధ్యాయులు గ్రామస్తులు అంగన్వాడి ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు డీలర్లు విత్తన రసీదులు ఇవ్వాల్సిందే



జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**మల్యాల, ప్రభాతవార్త** విత్తన డీలర్లు రైతులకు విత్తనాలు అమ్మితే తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సిందేనని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ అన్నారు, గురువారం ఆయన మల్యాల మండలంలో పలు విత్తన ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విత్తనాలు రసా యనిక ఎరువులు , అమ్మకాలు, నిలువలు, ఈ పాస్ రిజిస్టర్ లను పరి శీలించారు, రసాయనిక ఎరువులైన యూరియా, డిఎపి కాంప్లెక్స్, ఎరువు లను ఈపాస్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు విత్తనాలు అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, అనంతరం పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగా వేసిన రైతు పొలాన్ని సందర్శించి, సూపర్ ఫాస్ట్ ఎరువు లను ఎకరానికి రెండు 50 కిలోల సంచులు చొప్పున అడుగుల వేసుకోవాలని జీలుగా భూమిలో తొందరగా మురగడమే కాకుండా అధికంగా వరి మొక్కకు పోషకాలను అందిస్తుందన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఏఈఓ కారుణ్య కుమార్ పాల్గొన్నారు

## రాగం పేటలో భూభారతి రెవెన్యూ సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగం పేట గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సమావేశంలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడారు రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్య లపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు దీనివలన సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు దానికి సంబంధించిన ఆధారాలను చూపాలని కోరారు ఈ సందర్భంగా 459దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో నయాబు తహసిల్దార్ వి శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి ,త్రీపాల్ సింగ్ పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## కొండగట్టు ఆలయానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి, కొండగట్టు పరిసర ప్రాంతాలలో గృహ వ్యవసాయ రంగానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా విద్యుత్ సూపరిండెంట్ సాలియా నాయక్ అన్నారు, ఈ మేరకు గురువారం కొండగట్టు విద్యుత్ ఉప కేంద్రంలో నూతనంగా 5 ఎం వి ఏ సామర్థం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ని ప్రారంభించారు, కార్యక్రమంలో మల్యాల విద్యుత్ఏడి, ఏఈలు పాల్గొన్నారు

## రామన్నపేటలో ఘనంగా చదువుల పండగ

**మల్యాల, ప్రభాతవార్త** వేసవి సెలవుల అనంతరం గురువారం నుండి పాఠశాలలో తిరిగి ప్రారంభం కావడంతో మల్యాల మండలంలో పలు పాఠశాలలో చదువుల పండుగను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రామన్నపేటలోని జెడ్పి హైస్కూల్ ,మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతేకాకుండా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు, పలు ప్రైవేట్ పాఠశాలలో నిర్వాహకులు స్వాగత వేడుకలను కూడా నిర్వహించారు,



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**●ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి జూన్ 12 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు,.గురువారం చందుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారన్నారు, ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు..ప్రభుత్వం అర్హత గల ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరని గుర్తు చేశారు,రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు



చేసిందని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తు న్నామన్నారు..మన ప్రాంతలో రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..గత పదేళ్లుగా నిరక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుం దన్నారు,రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు..మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నరేష్ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతిలో చేర్పించి విప్ చేతుల మీదగా అడ్మిషన్ పొందారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదంగా మారిన కరెంట్ స్తంభం

**■పట్టించుకోని సెస్ అధికారులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం లోని రాజా నగర్ లో కరెంటు స్తంభం ప్రమాదంగా మారింది. రాజా నగర్ లో కొన్ని నెలలుగా కరెంటు స్తంభం ఒక పక్కకు ఒరిగి, కరెంటు వైర్లు కిందికి ఒగలడంతో ఆ ప్రాంతంలో నిత్యం సమస్య ఏర్పడుతుంది. గతంలో ఎన్నోసార్లు సెస్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. దీనికి తోడు అకాల వర్షంతో నిత్యం కరెంటుకు అంతరాయం ఏర్పాటు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే హై వోల్టేజ్ కరెంటు ద్వారా ఇంట్లో టీవీ, ఫ్రిడ్జ్ లాంటి వస్తువులు పాడవుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి ప్రమాదంగా మారిన స్తంభాన్ని తొలగించి,నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

ప్రభాతవార్త కొనరావుపేట:

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన మెరుగైన విద్యను అందజేస్తారని సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది వింటూ తల్లిదండ్రులకు మంచి పేరు గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేసిందని ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం అండగాఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ చందనగిరి గోపాల్ మాజీ ఎంపిటిసి నరసింహచారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనిఖీ

రుద్రంగి ప్రభాత వార్త:



ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రుద్రంగి మండలం లోని వివిధ విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను స్థానిక వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, ఎస్ఐ మోతిరాం, తంగళపల్లి మండల వ్యవసాయ అధికారి సంజీవ్ గురునారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు తనిఖీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ డీలర్లు నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మకూడదని, రైతులకు ఉపయోగపడేవి మాత్రమే వికిరయించాలని తెలిపారు. రైతులు రశీదు లేకుండా ఎరువులు, విత్తనములు కొనకూడదని, ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకు రావాలి అని సూచించారు.

## రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం రూ.86లక్షల 85వేలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం 15 రోజుల హుండీ ఆదాయం రూ.86లక్షల 85వేలు 3వందల 7 రూపాయలు వచ్చిందని ఆలయ ఈఓ వినోద్ తెలిపారు. రాజన్న ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఎస్‌పిఎఫ్, హోంగార్డ్ సిబ్బంది భద్రత పర్యవేక్షణలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు హుండీ లెక్కింపు చేపట్టారు. రూ.86లక్షల 85వేలు 3వందల 7 రూపాయలు నగదు రూపంలో ఆదాయం రాగా, 83 గ్రాముల వెండి, 05 కిలోల 500 గ్రాముల వెండి సమకూరిందని ఈఓ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఉర్దూ మీడియం పాఠశాలలో పుస్తకాల పంపిణీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ మీడియం పాఠశాలను వేసవి సెలవుల అనంతరం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు , తల్లిదండ్రులకు , ఉపాధ్యా యులు, ఉపాధ్యాయురాళ్లు స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు ముహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో వివిధ దశలలో ముఖ్యంగా తన అవిశ్రాంత కృషితో పాఠశాలను ఈ స్థాయికి తీసుకెళ్లిన దివంగత నాజర్ అలీ భాయ్,హాజీ భాయ్ గురించి ప్రస్తావించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందిస్తానని అక్రమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ కార్యదర్శి షాహిద్ పాషా, మసీదు అధ్యక్షులు మొహమ్మద్ బషీర్, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, మదర్సా ఉపాధ్యాయులు ముహమ్మద్ బషీర్, రిజ్వానా బేగం, నీలం రాధిక, విజయ్ కుమార్, నుజత్ సుల్తాన, మహేంద్ర, వనితా పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలనిమున్నూరుకాపుల నిరసన

.రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సామజిక వర్గం నుండి వేములవాడ శాసనసభ్యులుగా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గంలో చోటు ఇవ్వాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగ ఎర్రం గంగానర్స య్య మాట్లాడుతూ,1991 నుండి ప్రతి ప్రభుత్వ క్యాబినెట్ లో మున్నూరుకాపులకు ప్రాధాన్యం ఇచ్చి పదవులు ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులు అధికంగా ఉన్నారని తెలిపారు.వేములవాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేసి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపు కులస్థులను రాష్ట ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని అన్నారు. దేశానికి అన్నం పెట్టె కాపు కులస్తుల నుండి ఆది శ్రీనివాస్ ఎన్నికయినప్పటికి రాష్ట్ర అధిష్టానం గుర్తింపు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమలలో పాల్గొనమని అన్నారు.అవసరమైతే పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.మున్నారుకాపులను గుర్తించి మంత్రి పదవి ఇచ్చే వరకు మున్నూరుకాపులందరం ప్రతి రోజు నిరసన తెలుపుతమని అన్నారు.ఈ కార్యక్రమంలో,ఇప్ప మహేష్,ఇప్ప నరేష్,నంద్యాడపు లక్షీ ృ నర్స య్య,ఎర్రం సత్తయ్య,ఎర్రం రాజలింగం,నంద్యాడపు శ్రీనివాస్,కొల రమేష్,ఆకుల శ్రీనివాస్,పుదరి మహిపల్,ఎర్రం అరవింద్,పల్లికొండ వినయ్,ఇర్ణం నవీన్,ఆకుల మణిసాయి,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నేడు పెద్దపల్లి జిల్లాలో మంత్రుల పర్యటన

## ◗మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
## ◗జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నేడు పెద్దపల్లి జిల్లాలో మంత్రులు పర్యటించనున్నారు. జిల్లాలో జరగనున్న మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్, చందంపల్లి, రాంపల్లిలో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు పర్యటించనున్నారని, ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం చందంపల్లి లో (196), రాంపల్లి లో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ



చేస్తారని అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని, ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎసిపి కృష్ణ, ఎలిగేడు తహశీల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## డిప్యూటీ కమిషనర్‌కు సిపిఎం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ డివిజన్ల పెంపుదల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు, సూచనలతో నగర డిప్యూటీ కమిషనర్‌కు సిపిఎం నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. గత వారం రోజుల క్రితం రామగుండం కార్పొరేషన్‌లోని 50 డివిజన్లను 60 డివిజన్లుగా పెంపుదల చేస్తూ రామగుండం మున్సిపల్ కమిషనర్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం ఏరియాలో కొత్తగా చేసిన డివిజన్లలో ఇంటి నంబర్ ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుందో వివరంగా పొందుపరచలేదని, అలాగే భీమునిపట్నం ఏరియాను మూడు పార్టులుగా 3 డివిజన్లలో చేర్చారని, ఏ పార్టు ఎక్కడి నుండి ప్రారంభమవుతుందో సూచించలేదని, ప్రస్తుతం 2వ డివిజన్‌గా ఉన్న అన్నపూర్ణ కాలనీ 42 ఇంటి నెంబర్‌తో గల ఏరియాను ఏ డివిజన్లోనూ సూచించలేదని, డివిజన్ల హద్దులతో కూడిన మ్యాప్ ప్రకటించాలని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి కొత్త డివిజన్ల తుది రూపం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి పాల్గొన్నారు.

## జివిటిసిలో ఇంటర్వ్యూలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కిమ్స్ ఫౌండేషన్, టెక్ మహీంద్రా సంయుక్త భాగస్వామ్యంతో ఇవ్వనున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన సింగరేణి ఆర్జీ 1 జివిటిసిలో సింగరేణి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు గురువారం నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ పాల్గొన్నారు. ఉచిత శిక్షణ కోసం 118 మంది దరఖాస్తు చేసుకోగా, ఇంటర్వ్యూలకు 82 మంది యువతులు హాజరయ్యారు. కిమ్స్ ఫౌండేషన్ హెచ్ఆర్ మేనేజర్ ఇంటర్వ్యూలను జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 16 నుంచి హైదరాబాద్‌లోని కిమ్స్ ఫౌండేషన్‌లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ, ఉచిత భోజనం, వసతి కల్పించబడుతుందని, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15 వేల నుంచి 25వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ట్రైనింగ్ మేనేజర్ ఎన్.దేనిల్ కుమార్, డిజిఎం కృష్ణ, మురళీ, వేణుగోపాల్, మాధవ రెడ్డి తదితరులున్నారు.

## 11వ గనిలో జిఎం సేఫ్టీ సందర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.మధుసూదన్, ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ గురువారం సందర్శించారు. ముందుగా డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను సందర్శించారు. ఉదయం 9 గంటల షిఫ్ట్ ప్రారంభంలో భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రసంగించారు. ఏజెంట్ ఆఫీసు వద్ద గనికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. తరువాత భూగర్భ గనిలోకి దిగి రక్షణ చర్యలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గనిలో తీసుకున్న జాగ్రత్తలను పరిశీలించారు. వీరితోపాటు ఏజెంట్ సి.శ్రీనివాస్, మేనేజర్ బి.మల్లేశం, సేఫ్టీ ఆఫీసర్, ఇతర అధికారులు తదితరులున్నారు.

## పర్యావరణ హిత సహజ వాయువుల వినియోగంపై... సింగరేణి ఆర్జీ2 ఏరియాలో అధ్యయన కమిటీ సందర్శన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పర్యావరణ హిత సహజ వాయువుల వినియోగంపై సింగరేణి ఆర్జీ2 ఏరియాలో అధ్యయన కమిటీ గురువారం సందర్శించింది. ఈ సందర్శనలో మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జిఎల్) సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్పొరేట్ జిఎం (ఇ అండ్ ఏం) ఓసిపిలు డివిఎస్ఎస్ఎన్ రాజు, అధ్యయన కమిటీ ఎంఎన్‌జిఎల్ డైరెక్టర్ మేజర్ శంకర్ కరాజాగీ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ఎస్‌కె సింగ్, వారి బృందం సందర్శించారు. ముందుగా ఆర్జీ 2 ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంధన వినియోగ పద్ధతులు, వాహనాల ప్రాసెస్, పరికరాల పనితీరు, పర్యావరణ హిత చర్యలు వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలుసుకొని, ఓసిపి3 వ్యూ పాయింట్ ద్వారా స్థల పరిశీలన, క్వారీలోనికి వెళ్ళి పని స్థలాలను పరిశీలించారు. నేచురల్ గ్యాస్ వాడకం సాధ్యాసాధ్యాలపై ఈ బృందం సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. ఈ విధానం ద్వారా సంస్థలో కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు, ఆర్థికంగా కూడా మెరుగైన ఫలితాలు సాధించగలమన్న ఆశాభావాన్ని కార్పొరేట్ జిఎం డివిఎస్ఎస్ఎన్ రాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహ రావ్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ జీవి రాజాజీ, షావేల్ సెక్షన్ ఇన్‌చార్జ్ టి.జనార్ధన్, ఎల్అండ్‌టి, కమీన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగహన

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలోని ప్రజలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల ముఖ్యంగా అతిసార వ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏక్లాస్ పూర్ పల్లె దావఖానా సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా పల్లె దావకాన డాక్టర్ డి జ్యోతి, స్వప్న ఏ ఎన్ ఎం అసిస్టెంట్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ అతిసార వ్యాధి అంటే ఏమిటి దీనిని ఎలా నివారించాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు ఒక రోజులో మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు పలుచగా విరోచనాలు అయితే దాన్ని అతిసారా అంటారు అతిసారం సాధారణంగా ఐదు నుండి ఏడు రోజులు లోపల తగ్గుతుంది లేదంటే రెండు వారాల వరకు ఉంటుంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు భోజనానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి స్వచ్ఛమైన తాగునీటిని ఉపయోగించాలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వంట పాత్రలు తాగునీటి పై మూతలు సరిగ్గా పెట్టుకోవలెను ఎక్కువ ఉడికించిన పదార్థాలను తీసుకోవాలని ఓ ఆర్ ఎస్ జింక్ తీసుకోవాలి ఓ ఆర్ ఎస్ ద్రావణం శరీరంలో కోలిపోయిన వాటిని ఖనిజాలను తిరిగి నింపుతుంది రోగ నిరోధిక వ్యవస్థను తిరిగి మెరుగుపరుస్తుంది ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తయారు చేసే విధానం వివరించారు శిశువులకు 26 నెలలు ఓ ఆర్ ఎస్ జింకు టాబ్లెట్ ( 20 గ్రాముల ) 14 రోజులపాటు ఇవ్వాలి పిల్లలకు ఆరు నెలల పై వారికి ఓ ఆర్ఎస్ జింక్ టాబ్లెట్ 14 రోజులపాటు ఇవ్వాలి అని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో (డాక్టర్ డి జ్యోతి )స్వప్న ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ పి శ్రీనివాస్ జే రాజ్యలక్ష్మి ృ పి రజిత పి లక్ష్మి ఆశా కార్యకర్తలు అంగన్వాడి ఆయా రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయాలు చేస్తే చర్యలు తప్పవు

మంథని ప్రభాతవార్త:



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఏ డీ ఏ అంజనీ తెలిపారు. గురువారం టాస్క్ ఫోర్స్ లో భాగంగా మంథని మండలంలోనీ పలు ఎరువుల దుకాణాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలని అరికట్టాలని మండల వ్యవసాయ అధికారి దాసరి నవ్య, ఎస్సై రమేష్ షాప్స్ లో తనిఖీలను నిర్వహించారు. అనాదికారికంగా విత్తనాలు ఎరువులను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డీలర్లకి ఆదేశాలు జారీ చేశారు . ఎవరైనా డీలర్లు రైతులకి కొనుగోలు చేసిన విత్తనా లకు రసీదు ఇవ్వనిచో గ్రామాల్లో విడిగా సంచులలో విత్తనాలు విక్రయించినట్టు సమాచారం తెలిస్తే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకు రావాలనీ సూచించారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కొరకే ప్రభుత్వ పాఠశాలలు

## జిల్లా విద్యాధికారి మాధవి

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలంలో విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, సమగ్ర అభివృద్ధి పెంపొందించుటకే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ఉదయం ధర్మారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆమే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా నెలకొని ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని వివిధ రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. గత సంవత్సరం ధర్మారం మండలం పదవతరగతి ఫలితాల్లో మరియు ఎఫ్. ఎల్. ఎన్ చాంపియన్ షిప్ పోటీల్లో అగ్రభాగాన నిలవటం ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం అని అన్నారు.తర్వాత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం స్వయంగా తిని మధ్యాహ్నభోజన ఏజెన్సీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఈ రోజు నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ వివరాలను సమీక్షి ంచారు.విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. నూతన నంగా పాఠశాలల్లో చేరిన విద్యారలకు అడ్మిషన్ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు.నూతన ప్రవేశాల్లో ప్రాథమిక పాఠశాల ఖేష్,పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజే పద్నాలుగు మంది విద్యార్థులు ప్రవేశం పొందటం పట్ల జిల్లా విద్యాధికారి మాధవి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి



విద్యార్థులకు ప్రవేశ పత్రాలను స్వయంగా అందించారు. ప్రవేటు పాఠశాలల నుండి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుకురావటం మంచి పరిణామం అనీ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తూ అన్ని పాఠశాలల్ని బలోపేతం చేయటానికి కంకణబద్ధులు కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖందేరావు,పరిక్షిత్ నరేందర్‌రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్‌సాగర్, ప్రధాన ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒక ప్రస్థానం పుస్తకం ఆవిష్కరణ

ప్రభాతవార్త, పెగడపల్లి:



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నూతి మల్లన్న రచించిన ఒక ప్రస్థానం పుస్తకాన్ని పెగడపల్లి మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి,నాయకులు ,మాజీ సర్పంచ్ లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈశ్వర్ సింగరేణి సంస్థ ల్లో కోల్ కట్టర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అభ్యుదయ భావాలున్న ఈశ్వర్ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ప్రభుత్వ విప్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా, పదవులను నిర్వహించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును సాధించారని, ఎంతో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. ఆరు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత ఈశ్వర్‌ది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల. పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గోలి శోభ సురేందర్ రెడ్డి, మాజీ మండల రైతు సమితి అధ్యక్షుడు ఉప్పుగాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గాజుల గంగాధర్ , నాయకులు ఐరుగురాల ఆనందం,కొరుకంటి రాజేశ్వర్ రావు, బండి వెంకన్న, అంద వెంకటేశం, నగావత్ తిరుపతి నాయక్, మాజీ డైరెక్టర్ వెల్మ సత్యనారాయణ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి లలో కిచెన్ గార్డెన్ ఏర్పాటుతో ఆరోగ్యం : సిడిపిఓ వీరలక్ష్మి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్‌గార్డెన్‌ల ఏర్పాటుతో ఆరోగ్యం చేకూరు తుందని మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగ మండలం లోని గొల్లపల్లి, బీబీరాజ్పల్లి , దట్నూర్ లలో నిర్వహించిన కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు.మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి లో చేర్పించారు.కిచెన్ గార్డెన్ లో భాగంగా విత్తనాలను అలికారు అనంతరం మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనాలు ఉన్నచోట ఆకు కూరలు, కూరగా యలు, పండ్ల మొక్కలు కూడా పెంచాలని తక్కువ స్థలం ఉంటే కుండిల ల్లో ఆకు కూరలు పెంచాలని టీచర్లకు సూచించారు. ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పెంచడం వల్ల ఆరోగ్యం బావుంటుందని కిచెన్ గార్డెన్ పెంచటం వల్ల కలిగే లాభాలు, ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జ్యోతి,జానకి,టీచర్లు అనంతలక్ష్మి ,సాయిలత,రాధా,మంజుల ఆయాలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

## భూభారతి అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన

■భూ సమస్యలపై రైతుల వినతి

ఎండపల్లి ప్రభాతవార్త:




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టం భూభారతి ఆర్ ఓ ఆర్ అమలులో భాగంగా రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సు(గ్రామ సభ)లు నిర్వహిస్తోంది, మండలంలోని గుల్లకోట గ్రామంలో రెవెన్యూ సదస్సు (గ్రామ సభ) ఇన్చార్జ్ తహశీల్దార్ ఏ.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా రైతులు తమకు సంబంధించిన భూ సమస్యలను లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి గ్రామ రెవెన్యూ పరిధిలో 141 దరఖాస్తులు వచ్చాయని భూభారతి చట్టపరిధిలో ఉన్న భూ సమస్యల్ని వెంటనే పరిష్కారం అవుతాయని భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ గ్రామపం చాయతీ ప్రత్యేక అధికారి ఏ.అనిల్ కుమార్,గిర్దవర్ అన్వేష్,జూనియర్ సహాయకులు మహేష్, సుమలత, రికార్డ్ అసిస్టెంట్ అనసూర్య, పంచాయతీ కార్యదర్శి కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ లు కరుణాకర్, శ్రీధర్ ,రెవెన్యూ సిబ్బంది, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మహిపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్,కారోబార్ వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## బాలవొద్ది రాజు ఒడ్డెర సంఘంపోచమ్మ బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బాలవొద్దిరాజు వడ్డెర సంఘం గొల్లపల్లి ఆధ్వ ర్యంలో సంఘ సభ్యులు పోచమ్మకుబోనాలు తీశారు. డప్పు చప్పులతో ఇంటింటికి వెళ్లి బెల్లంతో వండిన బోనాలను నెత్తిన పెట్టుకొని మహిళలు పోచమ్మ ఆలయం వద్దకు తరలివచ్చి ప్రదక్షి ణ చేసి నైవేద్యం పెట్టి మేకలను బలి ఇచ్చి మొక్కులు చేయించు కున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవత పోచమ్మ ను కోరు కున్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి తిరుపతి, మండల అధ్యక్షులు మాగేని మహేష్,సంఘము ఉపాధ్యక్షులు దండి లక్ష్మన్, కోశాధికారి గండికోట విజయ్, జి. రాజయ్య, డి నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

▶వసతి గృహ సంక్షేమ అధికారి ఎండి అప్సర్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని బాలుర వసతి గృహం నందు ప్రవేశాల కొరకు అర్హులైన బాలురు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి ఎండి అప్సర్ ఒక ప్రకటనలో తెలిపారు, మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని,ఈ వసతి గృహంలో నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ బెడ్ షీట్స్, కార్పెట్స్, నాలుగు జతల దుస్తులు, అలాగే ప్రతి విద్యార్థికి మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు 150 రూపాయలు, 8 నుండి 10వ తరగతి వరకు 200 రూపాయలు స్టేషనరీ బిల్లు అందించబ డుతుందని, అలాగే వసతి గృహంలో గ్రీజర్,టీవీ, ప్యూరిఫైడ్ త్రాగునీటి సౌకర్యం, అలాగే నాణ్యమైన రుచికరమైన భోజన వసతి కల్పించబడు తుందనీ,మిగతా వివరాలకు నేరుగా వసతి గృహంలో గాని లేదా కింది 8919954982 ఫోన్ నెంబర్లో సంప్రదించవలసిందిగా వారు కోరారు

## విద్యుత్ ఘాతంతో గొర్రెలు మృతి

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం చామనపెల్లి గ్రామంలో మంగళవారం రోజున ప్రమాదవశాత్తూ విద్యుత్ఘాతంతో సుమారు 52 గొర్రెలు మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి గొర్రెల కాపరి కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

▪ఎఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్

ప్రభాతవార్త, పెగడపల్లి:

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని నామపూర్, సుద్దపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో ఏఎం సి చైర్మన్ రాములు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం ధరణి పేరు తో 18వ కాలంలో ఉన్న అనుభవ దారుల కాలం తొలగించి పెత్తందారులకు కొమ్ము కాచి నిజమైన రైతులకు అన్యాయం చేశారని, అట్టి ధరణి పోర్టల్ లో పూర్తిగా సమస్య ఉండడం వల్లనే ధరణి ని తొలగించి రైతుల సమస్యలు తీర్చడానికి రేవంత్ రెడ్డి సర్కార్ భూభారతి చట్టం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్,నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, ఆర్ఐలు శ్రీనివాస్ ,జమున,సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కులు శ్రీకాంత్ రెడ్డి, పవన్ రెడ్డి, భరత్ రెడ్డి ,విక్రమ్ రెడ్డి, సింగసాని స్వామి నలువాల నరసమ్మ,బలుసు మురళి,రైతులు పాల్గొన్నారు.



# నిరుపేదలు, గూడు లేని వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు

**◗ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్రంలో నిరుపేదల, గూడు లేని వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంతో సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. గురువారం వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అనంతరం ముదిరాజ్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రహారీ గోడ, సిసి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలో మంజూరీ అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు



చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందున సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదని, ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. లబ్ధిదారులు అందరూ త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# పల్లెల్లో.. పట్టణాల్లో.. ఇందిరమ్మ ఇండ్ల పండుగ..

**◗ అర్హులైన వారందరికి ఇండ్లు అందిస్తాం..**

**జర వెనుక.. ముందు.. ఒడితల ప్రణవ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు సంక్షేమ పథకాలతో పాటు మిగతా పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్థికంగా సమస్యలు ఉన్నప్పటికి ప్రజల సంక్షేమమే ముఖ్యంగా భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదినుండి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన పల్లెల్లో, పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పండుగ పేద ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. పట్టాలు పొందిన ఇండ్ల లబ్దిదారులు గ్రామాలలో తమ ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోస్తూ, శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామాల నుండి పట్టణాల నుండి ఒక కుటుంబ సభ్యునిగా వాళ్లు ఆహ్వానిస్తుంటే ఆనందంగా ఉందని, ఇంక మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన పేదలందరికి అంచలంచెలుగా జర వెనుక.. ముందు తప్పకుండా మంజూరు అయి వస్తాయని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. హుజురాబాద్ మండలం జూపాక, సింగాపూర్ గ్రామాలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ లబ్దిదారులకు పట్టాలు అందజేసి, పలువురికి భూమిపూజ చేసారు. ఎక్కడకు వెళ్లిన నుదుట కుంకుమ తిలకం దిద్ది లబ్దిదారులు ముగ్గుపోసుకుంటున్న ఈ తరుణంలో వారి ముఖాలలో అంబరాన్నంటే సంబరాలు ఆ కుటుంబంలో కనిపిస్తున్నాయని తాను కోరుకుంటున్నది అదేనని ప్రణవ్ అన్నారు. సింగాపూర్, జూపాక గ్రామాలలో 20కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గుపోసి కొబ్బరికాయ కొట్టారు. ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్దిదారులు మిఠాయిలు పంచి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పదికాలాల పాటు సుభిక్షంగా ప్రజాపాలన అందించాలని పలువురు నినాదాలు చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి విజయ్‌కుమార్‌లకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన 10ఏళ్లలో ఒక్క ఇండ్లు కానీ, ఒక రేషన్ కార్డు కానీ ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిలవ నీడలేని నిజమైన నిరుపేదలు, మధ్యతరగతి పేదలను కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేసి, వారికి నివాసాలు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసిందని ప్రణవ్ అన్నారు. మరో రెండు, మూడు నెలల్లో ఇండ్లు రాని వారికి మరో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్ష రాజకీయ పార్టీల జూట మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఆ బాధ్యత తానే నియోజకవర్గంలో తీసుకుంటున్నానని ప్రణవ్ నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సుగుణాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కేతిరి రాజిరెడ్డి, మేకల తిరుపతి, కిరణ్‌కుమార్, సొల్లు బాబు, తాళ్లపెల్లి రాజమొగిలి, మొలుగూరి సదయ్య, సందమల్ల నరేష్, దేశిని కోటి, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, పర్లపల్లి నాగరాజు, పాతకాల అనిల్, ఎగిత అశోక్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రెడ్డి చెరువులో జోరుగా మట్టి దందా

**◗ అనుమతి గోరంత.. తవ్వేది కొండంత**

**◗ పరిమితికి మించిన రవాణా**

**◗ పట్టించుకోని సంబంధిత అధికారులు**

మంథని రూరల్ ప్రభాత వార్త:

నామమాత్రంగా ప్రభుత్వ అనుమతి తీసుకుని ఇష్టారాజ్యంగా అక్రమంగా చెరువులోని మట్టిని దర్జాగా దోచుకెళుతున్న అధికారులు చూస్తూ ఉండడం విడ్డూరం. వివరాల్లోకి వెళితే మంథని, గంగపురి సూరయ్యపల్లి కాకర్లపల్లి పరిధిలో గరెడ్డి చెరువులో మట్టిని పగలు రాత్రి అనే తేడా లేకుండా తవ్వేస్తున్నారు. అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను ఆసరాగా చేసుకుని కోట్ల విలువ చేసే మట్టిని తోడేస్తున్నారు అనుమతి గోరంత తవ్వేది కొండంత అనే చందాగా రెడ్డి చెరువులో మట్టి మాఫియా యదేచ్ఛగా సాగిస్తున్నారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మట్టి మాఫియా ఇష్టానుసారంగా వందల మట్టి టిప్పర్లతో సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు నుంచి ఎంత క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకున్నారో అంతవరకే మట్టిని తీసుకెళ్లాలి ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకే తరలించవలసి ఉంటుంది. దీనికి భిన్నంగా రెడ్డి చెరువులో రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టాను సారంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనిపై స్పందించవలసిన సంబంధిత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా స్పందించి అధికారులు అక్రమంగా జరిగే మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**■ కలెక్టర్ పమేలా సత్పతి**

**■ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

# వీహబ్ భవనం జూన్ చివరి నాటికి పూర్తి చేయాలి

**◗ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జూన్ చివరి నాటికి మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు వీహబ్ భవనం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని వీహబ్, రాఘవ పూర్ గ్రామంలోని మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వీహబ్ భవనం పనులు జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నవంబర్ నాటికి మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ శక్తి భవనం ప్రారంభించుకోవాలని, ఆ దిశగా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండలములోని వల్లంపట్ల గ్రామములో గల అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాలు నేర్పించడముతో పాటు ఆట పాటలతో వారిని కేంద్రాలకు వచ్చే విధంగా తయారు చేయాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారము అందించడం జరుగుతుందని సూచించారు. చిన్నారుల మానసిక, శరీరక ఎదుగుదలకు అంగన్ వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టీచర్లు దొడ్ల రేఖ, చిత్ర రేఖ, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



## అంగన్ వాడిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామములో గల అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులకు అక్షరాలు నేర్పించడముతో పాటు ఆట పాటలతో వారిని కేంద్రాలకు వచ్చే విధంగా తయారు చేయాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారము అందించడం జరుగుతుందని సూచించారు. చిన్నారుల మానసిక, శరీరక ఎదుగుదలకు అంగన్ వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టీచర్లు దొడ్ల రేఖ, చిత్ర రేఖ,చిన్నారులు,తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం తగదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం తగదని మానకొండూర్ నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఓరుపుల రాములు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయాస్తం మేనిఫెస్టో బోగస్ అని అన్నారు.ప్రస్తుతం 1150 ఉన్న విద్యార్థుల పాస్ బస్సు రేట్లు 1400కు పెంచడం దుర్మార్గం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో ఏమి లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## మా పిల్లలకు సరైన విద్యాబోధన కావాలి!

,వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ నాయక్ తండా ఎంపిపిఎస్ ప్రభుత్వా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నారని కానీ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, ఒక్క టీచర్ తో తమ గ్రామ పిల్లలకు విద్యా బోధనలో సరిగా న్యాయం చేయలేక పోతున్నారని ఇదే పాఠశాలలో మరో టీచర్ పోస్టు ఖాళీగా ఉందని ఇట్టి టీచర్ పోస్టును భర్తీచేసి తమ గ్రామ విద్యార్థిని విద్యార్థులకు సరైన విద్యను అందించాలని గ్రామ ప్రజలు మండల విద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

## బిజెపి మండల కోశాధికారిగా లింగ

నాగారం జూన్ 12 ప్రభాత వార్త

బిజెపి మండల కోశాధికారిగా నాగారం బంగ్లా గ్రామానికి చెందిన నీలం



లింగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగారం బిజెపి మండల అధ్యక్షుడు కుంభం కరుణాకర్, బిజెపి జిల్లా నాయకులు మల్కాపురి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో కోశాధికారిగా ఎన్నికైన లింగయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కోశాధికారిగా ఎన్నికైనటువంటి లింగయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి తను శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాష బోయిన యాదగిరి, నరసింగ వెంకన్న, ఎల్లా చారి, చింటూ, నోముల యాకోబు, బొబ్బలి కిరణ్, వంగూరి మహేష్, భార్గవ్, గణేషు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

అక్రమ వెంచర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు లు డిమాండ్ చేశారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో అక్రమంగా వెలసిన వెంచర్ ను సిపిఐ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ,అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తూ కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నారంటూ ఫైర్ అయ్యారు.అక్రమ వెంచర్ నిర్వాహకులకు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం వెనకాడుతోందని విమర్శించారు.నిబంధనలు ఉల్లంఘించి ప్లాట్లుగా వేసి అమాయక ప్రజలకు అంటగడుతున్నారనీ ఆరోపించారు. గ్రామపంచాయతికి భూమి కేటాయించకుండా, రహదారులు,మురుగుకాలువ,విద్యుత్తు తదితర సదుపాయాలు కల్పించకుండానే యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నరాంటు



ఆగ్రహం వ్యక్తం చేశారు.డీటిపిసి పర్మిషన్ లేకుండా వెంచర్ లను ఎలా ఏర్పాటు చేస్తారంటు మండిపడ్డారు.రియల్టర్ లకు కొందరు అధికారుల అండదండలు ఉండడంతోనే ఇలాంటి అక్రమ వెంచర్ లు పుట్టగొడుగుల్లా ఏర్పడుతున్నాయి అని అన్నారు.ఫామ్ ల్యాండ్ పేరిట సాగు భూముల్లో గుంట నుంచి ఐదు గుంటల చొప్పున ఒక యూనిట్ చేసి వ్యాపారం చేస్తూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు.ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అన్ని ఉచితలే

వీర్నపల్లి ప్రభాత వార్త:

గర్జనపల్లి తండా పాఠశాలలో పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థి విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పాఠశాల యాజమాన్యంతో కలసి పంపిణి చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడిడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ప్రభుత్వ బడిలో విద్యాబోధన ఏకరూప డ్రెస్ లు పాఠ్య పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం,బోధన అనుభవం కలిగిన అధ్యాపకులు ఆహ్లాదకరమైన వాతావరణ తరగతి గదుల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యాబోధన అందించ బడుతుందని కాబట్టి తల్లితండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు



ప్రైవేట్ కాదు ప్రభుత్వ బడిలో చేర్పించాలని మాట్లాడారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సీతారాం నాయక్ తండా, జవహర్ లాల్ నాయక్ తండా, గర్జనపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు ఉన్నారు

## వర్షాకాలం దృష్ట్యా శిధిలావస్థ ఇళ్లలో నివసించ రాదు

### మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్

సూర్యాపేట టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:

100 రోజుల ప్రణాళికలో భాగంగా 11వ రోజు సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు రాయిని గూడెం సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షి త ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షి ంచు కోవాలి అని .. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహానాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి



స్ట్రీట్ వెండర్ సంఘులు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్ ,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , యాదగిరి ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

నాగారం జూన్ 12 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై వస్తున్నా అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీడియో ఎడిటింగ్ ల ద్వారా ఎమ్మెల్యేను మానసికన్న కుంగతీసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి మంత్రుల సహకారంతో ఇప్పటివరకు 1500 కోట్ల అభివృద్ధి పనులు చేశారని అన్నారు. చెక్ డ్యామ్ లో నిర్మించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారని అన్నారు. ఇసుక పాలసీ ద్వారా గ్రామాలకు రెవెన్యూ అందే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ జూనియర్ కాలేజీ తెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట భిక్షం యాదవ రెడ్డి భయ్యాం వెంకన్నముకుంద రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్కే వలి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆంజనేయులు నరేష్ రామ్మూర్తి పరుశరాములు సోమయ్య సైదులు జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి

### -- ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వహణాధికారి విద్యాలత

కమలాపూర్, ప్రభాత వార్త:

ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కార్యనిర్వహణాధికారి విద్యాలత పేర్కొన్నారు. కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని మౌళిక వసతులు, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలోని 14 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నాణ్యమైన విద్య అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో మొదలగు అన్ని రంగాల్లో ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, కావున ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి లక్షల కొద్ది ఫీజులు చెల్లించి ఆర్థికంగా కుటుంబం దెబ్బ తినకుండా ఉండే విధంగా ఉండాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై, తమ పిల్లల చదువుపై ఎప్పటికప్పుడు పరిశీలించుకుని, ఉపాధ్యాయులతో చర్చించి, వారి పిల్లలకు మెరుగైన విద్య అందే విధంగా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు సామూహిక ఇంకుడు గుంత నిర్మాణానికి మార్కౌట్ ఇచ్చి, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంస్థల వద్ద ప్రతి పాఠశాలలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించడం తప్పనిసరి అని జిల్లా అధికారి తెలిపారు. అదే విధంగా ప్రతి ఇంటిలోనూ వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని, మురుగునీరు నిల్వలు తగ్గుతాయని వివరించారు. ఉపాధి హామీ పథకం కింద ఉచితంగా ఇంకుడు గుంతలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామ ప్రజలు ఇంకుడు గుంతల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గుండె బాబు, ఎంఈఓ కే. శ్రీధర్, సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వీరస్వామి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామైక్య సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -- తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు భూ భారతి



రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం రూపొందించారని, బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు వారి సమస్యలపై 161 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, ఎంపిఎస్ఓ, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ ఉద్యోగ సాధనలో ప్రతి విద్యార్థికి అపార అవకాశాలు ఉంటాయని, విద్యార్థికి ప్రయోగాత్మ నైపుణ్యము కావాలని అన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరియైన అభ్యర్థులు దొరకక కొన్ని ఉద్యోగాలు చాలా రోజుల వరకు ఖాళీగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు యూనివర్సిటీ సిలబస్ ప్రకారం చదివిన విషయాలలో మాత్రమే పరిజ్ఞానంను కలిగి ఉండకుండా పరిశ్రమలకు అవసరమైన అదనపు విషయాలను నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు తమను పెంచి పోషించిన తల్లిదండ్రులకు, విద్యా బోధించిన అధ్యాపకులకు కృతజ్ఞతా భావంతో ఉండి వారి ఆశీస్సులను పొందాలని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ హ్యుమానిటీస్, సైన్స్ అధిపతి డాక్టర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి చదువు ముగించుకొని సమాజంలోకి అడుగుపెట్టే సందర్భంలో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్, డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్నప్పుడు నేర్చుకున్న విషయాలను ఉద్యోగం చేస్తున్నప్పుడు ఉపయోగించి తాము చేస్తున్న పనిలో నిష్ణాతులు కావాలని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే. రవీంద్రబాబు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు వివిధ రూపాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంను బోధించామని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ సివిల్ విభాగంలో విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉద్యోగాలు ఉంటాయని, వివిధ రకాల ప్రాజెక్టులు వివిధ రకాల నిర్మాణాలు సమాజంలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయని, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సివి ఇంజనీరింగ్ డిజైన్లలో, ఫీల్డ్ వర్క్ లో ఉద్యోగాలు సంపాదించగలరని అన్నారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అధిపతి డీన్ డాక్టర్ యోగేష్ పుండలిక్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్ ను సరఫరా చేయుటకు లెక్కలేనన్ని ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉప్పల్ లో సిఐ నేతృత్వంలో చెట్ల తొలగింపు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని కన్నూర్ క్రాస్ రోడ్ నుండి భీంపల్లి వరకు ఉన్న రోడ్డులో ఇటీవల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు కారణం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు అడ్డంగా ఉండటం. ఈ సమస్యను పరిష్కరించడానికి ఉప్పల్ గ్రామ యువత ఆధ్వర్యంలో కమలాపూర్ సిఐ ఈ. హరికృష్ణ నేతృత్వంలో ఆ చెట్లను గురువారం తొలగించారు. ఈ కార్యక్రమం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడి, ప్రమాదాలు తగ్గుతాయని, ఉప్పల్ గ్రామ యువత, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమని సిఐ హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మొండెద్దుల నాగరాజు, పసునూటి రాణా ప్రతాప్, కొయ్యడ రాజు, తాళ్ల శ్రీధర్, నదునూరి పరమేష్, జెట్టి రాములు, ర్యాకం గట్టయ్య, మంద అనిల్, అజయ్, చిరంజీవి, సాయి, రాకేష్ పాల్గొన్నారు.




## కొండ చిలువలతో గ్రామంలో భయాందోళన

### -- అటవీ ప్రాంతం నుండి గూడూరులోకి కొండ చిలువల దండయాత్ర

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కొండచిలువల ఆవిర్భావం గ్రామస్తులను భయాందోళనకు గురిచేసింది. రెండు నెలల వ్యవధిలోనే మూడు కొండచిలువలు గ్రామంలో కనిపించడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మొదటి కొండచిలువ గూడూరు గ్రామ శివారులోని ఇనుప సామాను కొట్టు వద్ద కనిపించగా అటవీ శాఖ అధికారులకు అప్పగించడం జరిగింది. తర్వాత మే నెలలో గూడూరు గ్రామ శివారులోని చెరువు సమీపంలో మరొక కొండచిలువ కనిపించగా గ్రామస్తులు దానిని తీసుకుని వచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఇటీవల బుధవారం గూడూరు గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కొండచిలువ కలకలం రేపింది. సిబ్బంది తరగతి, హాస్టల్ గదులు శుభ్రం చేస్తుండగా ఓ బాత్రూంలో కొండ చిలువ దర్శనమిచ్చింది. సిబ్బంది భయభ్రాంతులకు గురై ఎస్ఓతో పాటు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ, జూ పార్క్ సిబ్బంది వచ్చి కొండ చిలువను పట్టుకెళ్లి అడవిలో వదిలిపెట్టారు. గూడూరు గ్రామంలో కొండచిలువలు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలో ఇంకా ఎన్ని కొండ చిలువలు ఉన్నాయో అని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.





## నూతన సాంకేతిక పరిజ్ఞానం ను రైతులు వినియోగించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని వాటిని వినియోగించుకుని లబ్ది పొందాలని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం హుజురాబాద్ లోని రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు నిర్వహించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. వివిధ రకాల వరి చీడలు పీడలు, సమస్యలు పరిష్కారాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానము ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. శ్రీధర్, డా. అవినాష్, లింగం, హైదరాబాద్ ఎన్ఏఆర్ఎం శాస్త్రవేత్త, డా. సువర్ణ, జి. వేణు గోపాల్ లు ఆయిల్ పామ్, అంతర పంటల సాగు, పంట మార్పిడి పై అవగాహన కల్పించారు. నూతన సాంకేతికను జోడించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులు కొంత పాటిస్తూ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పొద్దుటూరి సతీష్ కుమార్ రెడ్డి, నిఖిల్ కుమార్, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.